Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102882

★ తుర్కీ అభిమానము పొందుటకై జర్మను ఎత్తులు ★

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

★ చైనాచే జపాను సేనల అపజయములు ★

సంపుటము ౧౪ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ర ఫాల్గుణ బ॥ ౮ (౧౬-౬-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౨౭

బాల్కనురంగము సిద్ధమైనదా?

ప్రతిచిన్న జాతికి స్వాతంత్ర్యపు హక్కున్నది

ప్రజా ప్రభుత్వవిధాన రక్షణకు అమెరికా సహాయపడవలెను

అమెరికా అధ్యక్షుని రేడియో ప్రసంగము

అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారు మార్చి ౧౫వ తేదిన అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రధాన నగరమగు వాషింగ్టనులో "వైట్ హౌస్" విలేఖకుల సంఘమునుద్దేశించి బ్రాడుకాస్టు ఉపన్యాసం చేయుచు అమెరికా ప్రజలు ప్రపంచమందలి ప్రజాప్రభుత్వవిధానము నశించిపోకుండుటకై నియంతృ రాజ్యములగు జర్మనీ ఇటలీ, జపానులతో పోరాడుచున్న బ్రిటను గ్రీసు, చైనాలకు కావలసిన యుద్ధసామగ్రిని పంపించి వేగముగా తోడ్పడవలెనని ప్రబోధించిరి. పూర్వమహాసంగ్రామ కాలములో జర్మనుల ప్రజలకు అమెరికాలోని వారల ప్రతినిధులు చెప్పినదేమనగా అమెరికా సంయుక్త రాజ్యములో ఐకమత్యము లేదని చెప్పిరి. ఇపుడు యూరపు ఆసియా ఖండముల నియంతలు అమెరికా ప్రజల ఐకమత్యమును శంకించవీలులేదు. వారలు ఐకమత్యముగలవారై రానున్న ఉపద్రవమును ఎదుర్కొనుటకు అమెరికా ప్రజా స్వామ్యము కార్యాచరణకుదిగినదని రూజ్వెల్టుగారు చెప్పిరి. వలస రాజ్యములను మార్చుకొనుటకుగాని యూరపులో సరిహద్దులుమార్చుకొనుటకుగాని నాజీలిపుడు యత్నించుటలేదు. అమెరికా ఖండముతో సహా ప్రతిఖండములోను ప్రజాప్రతినిధులు రాజ్యపాలనసాగించు పద్ధతి నాశనము చేయుటకు కృషి చేయుచున్నారు. రాజ్యాధికారమును దౌర్జన్యముతో లాగుకొన్న కొద్దిమంది వ్యక్తులు ప్రభువులై తక్కినవారందరిని పశువుల మందలవలె ఆడించు పద్ధతులను స్థాపించుటకై వారలు యత్నించుచున్నారు. ఇట్లు సైన్యవిజయముచే బలవంతముగ బానిసలను చేయుపద్ధతిని స్థాపించుచో మానవులు శాశ్వతముగా దానికి లొంగియుండుటకెన్నటికిని అంగీకరించరని రూజ్వెల్టుగారనిరి.

పిమ్మట ఇటీవలనే అమెరికా శాసనసభవారామోదించిన అరువుకవులు చట్టమును గురించి రూజ్వెల్టుగారు చెప్పుచు అదిగొప్ప అమెరికా ప్రజలకంఠములతో ఆమోదించబడినదని చెప్పిరి. ఈ శాసనామోదముతో నియంతలతో విరోధం లేకుండా సమాధానపెట్టుకొనిపోవలెనను వారి యత్నాలు అంతమైనవనిన్నీ నిరంకుశ దౌర్జన్యశక్తులతో ఎట్లయినను రాజీ చేసికొనవలెనను మాటకింతటితో స్వస్తియని చెప్పిరి. పిమ్మట రూజ్వెల్టుగారు అమెరికాలో వేగముగ యుద్ధపరికరాలను తయారుచేసి బ్రిటను, గ్రీసు చైనాలకు పంపవలెనని ప్రబోధించి పోయిన పదిమాసాలనుండి బ్రిటిషు ప్రజలు జర్మను విమానాల దాడుల నెదుర్కొనుచున్న ధైర్యమును మెచ్చుకొనిరి.

అధ్యక్ష రూజ్వెల్టుగారి ఈ ముగింపువాక్యము గమనించదగినది.

"తమ తోడిమానవులపై ప్రభువులుగా నుండగల అల్పమైన జాతివారెవరును ఇంతవరకు లేరు, ఇకముందును ఉండబోరు, ఏజాతిగాని, ఎంతచిన్నదైనను, స్వాతంత్ర్యముతో నుండుటకు హక్కుగలదేనని అమెరికనుల నమ్మకము".

రూజ్వెల్టుగారి ఉపన్యాసము జర్మనీ ఆక్రమించిన అన్ని దేశాలభాషలతో సహా మొత్తము ౧౪ భాషలలో బ్రాడ్ కాస్టు చేయబడినది.

అమెరికా సంయుక్తరాజ్య విదేశాంగమంత్రి కార్డెల్ హాల్ గారితో అమెరికాలోని బ్రిటిషు రాయబారి హాలిఫాక్సుగారు మార్చి ౧౫వ తేదిన ౪౦నిమిషాలు సంభాషించిరి. ఫ్రాన్సుకు అమెరికా ఆహారపదార్థాల పంపుటకు బ్రిటను అంగీకరించునా అనే విషయమై చర్చించినట్లు కనపడుచున్నది.

రూజ్వెల్టుగారి ఉపన్యాసము తుర్కీ రేడియో, గ్రీసు రేడియోలలో పొగడబడినది. కెనడా పార్లమెంటులో ప్రతికూలపక్ష నాయకుడును, ఆస్ట్రేలియా తాత్కాలిక ప్రధానియు మెచ్చుకొనినారు. జర్మను రేడియోలో చేసిన విమర్శ ఏమనగా అమెరికా బ్రిటనుకు ఎంతసహాయము చేసినను యుద్ధఫలితము మారదు - అని చెప్పబడినది. ఇపుడు జర్మనీ అమెరికాతో మైత్రిని తెగదెంపులు చేసికొనవలదని కొందరు తలచుచున్నారు.

అమెరికాలో బ్రిటిషు రాయబారియగు లార్డు హాలిఫాక్సుగారు మార్చి ౧౭వ తేదిన పత్రికావిలేఖకులతో ముచ్చటించుచు అమెరికానుండి బ్రిటనుకు పోవుచున్న సరకులలో కొద్దిభాగమునే జర్మను మధ్యలో ముంచివేయగలుగుచున్నదనియు, ఇకముందు యూబోటుల యుద్ధమును జర్మను లెంత తీవ్రముచేసినను ఇంతకంటె ఎక్కువ జరుగబోదనియు చెప్పిరి.

అమెరికా దేశరక్షణకు కావలసిన పదార్థాల ఉత్పత్తి చేసే పరిశ్రమలలో నేర్పుతో పనిచేయగల పనివారల సంఖ్య చాలావేగంగా తగ్గిపోవుచున్నదనియు, బ్రిటనుకు సహాయంచేయుటకై ఉత్పత్తి ఎక్కువ చేయదలచుకొన్న ఈసమయంలోనే ఇది తటస్థించినదనియు లోహవ్యాపారపు మేనేజరుల సమావేశంలో మార్చి ౧౭వ తేదిన విశదము చేయబడెను.

అమెరికా నౌకాశాఖ ప్రవీణులగు క్రిస్ నెల్సనుగారును, బ్రౌన్ వెల్స్ గారును లండనుకు పోవుచు మార్చి ౧౫వ తేదిన లిస్బనులో అమెరికా నౌకాశాఖకై జలాంతర్గాములనుతరుము నౌకలను నిర్మించుచుండుట పరీక్షించిరి.

బాల్కను వ్యవహారాలు

బాల్కనులలో యుగోస్లావియాను తన పక్షానికి చేర్చుకొనుటకై జర్మనీ ఇంకను రాయబారాలు చేయుచునే యున్నది. యుగోస్లావియా తాము తటస్థంగా నుండగోరుచున్నారు. కాని జర్మనీవారు యుగోస్లావియానుకూడ యుద్ధంలో దిగి జర్మనీకి తోడ్పడగోరుచున్నారు. యుగోస్లావియా ఇక లొంగినట్లు కానరాదు.

ఈలోగా జర్మనీ నిర్బంధమున్నను యుగోస్లావియా వారు తమ సేనలను పెంచుకొనుచున్నారు. యుగోస్లావియా సైన్యబలమును తగ్గించు ముద్దేశ్యముతో జర్మనీచేసిన సూచనలను యుగోస్లావియా సైనికాధికారులును, ప్రభుత్వంవారును తిరస్కరించినట్లు చెప్పుకొనుచున్నారు. జర్మనుసేనలు యుగోస్లావియాగుండా గ్రీసులోకి ప్రవేశింపదలచుచుండ యుగోస్లావియావారు అందుకు అంగీకరించుటలేదని విషయజ్ఞులు అనుకొనుచున్నారు.

యుగోస్లావియా గ్రీసులోని సాలోనికా కావలెనని కోరుచున్నది. జర్మనీ అడిగినదియ్యవలెనని కోరుచున్నదట.

ఇదియిట్లుండగా, వేసవి ప్రారంభంలోపునే బాల్కనురాష్ట్రాలు పెద్దయుద్ధరంగమగుననియు, యుగోస్లావియా గ్రీసు, తుర్కీ, బ్రిటను దేశాలు ఒక్కటై జర్మనీని ప్రతిఘటించగలవనియు బెల్గ్రేడు నగరమందలి సైనిక నాయకులు అనుకొనుచున్నారని ఒక వార్త వ్యాపించినది. ఇదెంతనిజమో ఇపుడు చెప్పవీలులేదు.

ఈలోగా హిట్లరు తుర్కీ అధ్యక్షునికి ప్రత్యేకదూతద్వారా పంపించిన సందేశానికి తుర్కీ అధ్యక్షుని జవాబు తుర్కీ విదేశాంగశాఖలోని ఒకగొప్ప ఉద్యోగిద్వారానే జర్మను అధికారులకు అందజేయబడినట్లు తెలిసినది.

జర్మనులు తుర్కీని సూటిగ తమ వైపునకు త్రిప్పుకొనుటకు యత్నించుచున్నట్లు కనపడుచున్నది. సుల్తాన్ అబ్దుల్ హమీదు గారి కాలములో జర్మను సేనానాయకుడగు ఫీల్డు మార్షల్ వాన్ డెర్ గోల్ట్జు గారు తుర్కీ సైన్యమును మంచిపద్ధతిలో నిర్మించియుండెను. అట్టివారి ౧౦౦వ సాంవత్సరిక సమయమును అవకాశముగాగొని తుర్కీయందలి జర్మను రాయబారులు, ఇతరజర్మనులు తుర్కీ నాయకులకు విందులుచేసి, తుర్కీవారి అభిమానమును పొందజూచుచున్నట్లు ఒక వార్త వచ్చినది.

అల్బేనియాలో ఇటలీ, గ్రీసులయుద్ధము

అల్బేనియాలో యుద్ధరంగము మధ్యభాగమున టెపెలెని ప్రదేశమున ౭ రోజులు ఇటలీసేనలకును గ్రీకుసేనలకును ఘోరయుద్ధము జరిగిన తర్వాత గ్రీకులు ఇటాలియులనోడించిరి. ఈపోరాటంలో మరణించినట్టియు గాయపడినట్టియు, గ్రీకులకు ఖైదీలుగా చిక్కినట్టియు ఇటాలియను సైనికుల సంఖ్య ౧౨ వేలకు తక్కువ ఉండదు.

పోగ్రాడెట్జ్, మాస్కో, స్కంబీ ప్రాంతములలో మూడురోజులు యుద్ధము జరిగిన తర్వాత గ్రీకులు ౩౦౦ మంది ఇటాలియను సైనికులను ఖైదుచేసిరి.

ఈ ఇటాలియను అపజయములవల్ల ఇపుడు అల్బేనియాలోని ఇటాలియను సేనలను నడిపించుచున్న సర్వాధిపతి కావెలెరో గారిపై ముస్సోలినీ గారికి క్రోధము వచ్చినట్లును, కావెలెరో గారుకాక వేరేయొక సైనికాధికారి సైన్యాధ్యక్షులపై పెత్తనములను పెట్టుచున్నట్లును తెలియుచున్నది.


బ్రిటిషువారు వేసిన బాంబులచేతనే, వాలోనా విమానాశ్రయాలలోని ఇటాలియను విమానాలు ధ్వంసమైనవి.

ఇటలీ ప్రధాననగరమగు రోంలో ఇపుడు నడచుచున్న బస్సులు టాక్సీలలో మూడవభాగము పెట్రోలుతో గాక గ్యాసుచే నడుపబడుచున్నవి.

అల్బేనియా తీరములో బ్రిటిషు నావికాదళము ఇటలీ నావను ముంచివేసినారు. ఆ నావలో [illegible] మాత్రముండెనని ఇటలీవారే చెప్పుచున్నారు.

చైనా జపానుల యుద్ధము

చైనాలో జపాను సేనలు మరికొన్నిచోట్ల ఓడించబడినట్లు వార్తలువచ్చినవి. ఇచాంగు పట్టణమునకు చైనాసేనలు ౫౦వేల జపాను సైనికులను తరిమివేసెను. యాంగ్ట్సీనది దక్షిణతీరముమీదుగ [illegible] ఇచాంగుకుపోవుటకుండే జపానుసేనలు యత్నించి విఫలములయ్యెను. [illegible] జపానువారు [illegible] కాని యిపుడు అది సాధ్యము కాదు. [illegible] ప్రదేశమును జపానువారు ఖాళీచేసినారు. [illegible] భాగములో [illegible]



కమలానెహ్రూ స్మారక వైద్యశాల ప్రారంభోత్సవమునందు గాంధిమహాత్ముడు హవనంలో పాల్గొనుచున్న దృశ్యము.

చినచైనా సేనలు జపాను సేనలను నెట్టుకొనుచు ముందుకుపోవుచున్నవి. కాంటన్ హాంకాంగ్ రైల్వే మార్గమువద్ద [illegible] దక్షిణమునకు [illegible] సేనల సతీవ్రయుద్ధము జరుగుచున్నది. చింగ్టూవద్ద విమానయుద్ధములో మార్చి ౧౫వ తేదిన జపానీయ విమానాలు కూలిపోయినవి. దక్షిణ క్వాంటుంగు రాష్ట్రములలో ఫోషన్ పట్టణము వశపర్చుకొన్నారని జపానువారు ప్రకటించినారు.

థాయిలాండు వ్యవహారము

థాయిలాండు, ఫ్రెంచి ఇండోచైనాలు ఒప్పుకొన్న నిబంధనలను చేర్చి సంధిపత్రము వ్రాయుటకై కొంతమంది ప్రతినిధులను ఇండోచైనావారు జపానుకు పంపుచున్నారు.

ఆస్ట్రేలియా, జపానులసంబంధము

ఆస్ట్రేలియాకు మొదటి జపాను రాయబారిగా వచ్చినవారు మార్చి ౧౫వ తేదిన పత్రికావిలేఖకులతో ముచ్చటించుచు ఆస్ట్రేలియా జపానుల మధ్య యుద్ధము జరిగే సూచనలు లేవనియు, రెండుదేశాల మధ్యత గాదాలున్నట్లు పత్రికలు పెట్టుచున్న ఘోష నిరాధారమనియు, బ్రిటను జపానులతో ఒడంబడిక రద్దుచేసికొని అమెరికా సంయుక్తరాష్ట్రములతో నౌకాదళసంబంధమైన ఒడంబడిక గావించుట వల్ల జపానుకు విచారము కలిగినదనియు చెప్పిరి.

ఆఫ్రికాలో బ్రిటను ఇటలీలయుద్ధము

ఆఫ్రికాలో అన్నిరంగాలలోను బ్రిటిషు సామ్రాజ్య సేనల పురోగమనము నిరంతరాయముగా సాగుచున్నది. [illegible] మొగడీషునుండి [illegible] మీదుగా [illegible] పోవురోడ్డుమీద చాలదూరము బ్రిటిషు సామ్రాజ్య సేనలు చొచ్చుకొనిపోయినవి. [illegible] అబిసీనియాలో ఇటాలియను [illegible] యుద్ధముచేయుచున్న [illegible] ములలోను ముందుకుపోవుచున్నవి. [illegible] త్రిపోలీలలో [illegible]

ఇక విమానాల [illegible] దక్షిణాఫ్రికా విమానదళం మార్చి ౧౫వ తేదీ [illegible] ఇటాలియను విమానా [illegible] చేసెను. [illegible] ౧౧ [illegible] టా [illegible] సవి.

బ్రిటిషు సామ్రాజ్య సేనల [illegible] ఇటాలియను [illegible]

దేశభక్త దళములుకూడ ముందుకుసాగగల్గుచున్నవి.

దక్షిణాఫ్రికా ప్రధానియగు స్మట్సుగారు మార్చి ౧౫వ తేదిన కేప్ టౌన్ నగరపు రేడియోలో ఉపన్యసించుచు ఇప్పుడు అమెరికా బ్రిటనుకు సహాయమును సంపనిశ్చయించినది గనుక అమెరికాకూడ యుద్ధములో దిగినట్లే యనియు, ఇక జర్మనికి అపజయము తప్పదని చెప్పిరి.

బ్రిటను జర్మనీలయుద్ధము

బ్రిటనుపై మార్చి ౧౫వ తేది రాత్రి విమానాల దాడులు తక్కువగానుండెను. లండనుపై వేయబడిన చిచ్చుబాంబులవల్ల లేచినమంటలు మరునాడుదయమునకే చల్లార్చబడెను. ఒక్కచోటమాత్రము కొంతజననష్టము కలిగెను. ౧౪వ తేదిరాత్రి బ్రిస్టల్ పట్టణంపైజరిగినదాడి చాలా తీవ్రమైనది. చాలానష్టము కలిగియుండునని భయపడుచున్నారు. అక్కడలేచినమంటలు మరునాడుదయమునకుగాని పూర్తిగా చల్లార్చుటకు సాధ్యపడకపోయెను. ఒకజర్మనువిమానము క్రిందకూల్చబడెను. ౧౪వ తేదీఉదయం దాడులు చాలతక్కువగా నుండెను.

మార్చి ౧౫వ తేదిరాత్రి బ్రిటిషువిమానాలు పడమటిజర్మనీలో కొన్నిచోట్లను, లోరియంటులో జలాంతర్గాములుండుచోటను బాంబులు వేసెను. డస్సెల్ డోర్ఫులోని పరిశ్రమస్థానాలపైకూడ బాంబులు వేయబడినవి.

ఇదివరలో నార్వేప్రాంతములో అనేకమైన జర్మనుఓడలను ముంచినట్టి ఒక బ్రిటిషునౌక ఇదివరకెన్నడో రావలసియుండ, ఇంకనురాకుండుటచే, అదినష్టమైపోయియుండవచ్చునని బ్రిటిషు అధికారులు తెలుపుచున్నారు.

మధ్యరాష్ట్రము, బరారుల ముస్లింలీగు మహాసభ

నవాబు బహాదర్ యార్జంగుగారి అధ్యక్షత

మధ్యరాష్ట్రము, బరారు రాష్ట్ర ముస్లింలీగు [illegible] నవాబ్ బహాదర్ యార్జంగు [illegible] జరుగగలదు. [illegible] ప్రారంభోత్సవము [illegible]

హైందవవివాహములలో కొన్ని దురాచారములు

(డి- రామానుజరావుగారు, బి-ఏ-)

ఈనాటివివాహములు రెండువిధములుగాను న్నవి. మొదటివి, విద్యార్థులు, పట్టణవాసులున గు వారిసంస్కరణవివాహములు రెండవతరగతికి చెందినవి, పూర్వాచారపరాయణులయు, పల్లె లలోనివసించువారియొక్కయు వివాహములు, దేశకాలపాత్రములననుసరించి సంఘమును సం స్కరించుట శ్రేయమే గాని అట్టిసంస్కరించు టశ్రేయమే, గానిఅట్టిసంస్కరణము దుష్పరిణా మములకొందగ, సరియైనమార్గము ననుసరించుటఅ త్యవసరము. విధవావివాహము సర్వజనసమాదర ణీయమే. దానిగురించిమూర్ఖులు హైందవులన గు మనసనాతనులతప్ప ఇతరులు భిన్నాభిప్రా యులుగాజాలరు. గాని యిట్టిసదాచారముగూ డ నేడినములలో దుష్ప్రయుక్తమగుట చింతనీ యము. ఏలయన విధవావివాహము అనుపేరున ఎనిమిదిలోమ్మిదిమంది పిల్లలతండ్రులయిన ఏబది అరువదిసంవత్సరములవృద్ధులు. ఇరువదిసంవత్సర ములయువతులను పెండ్లియాడుట మిగులఅలోచనీ యము. ఎందును, సమశీలగుణవయోవంతుల సం బంధమే శోభించును. ఇట్టివివాహములు విద్యా ర్థులప్రోత్సాహముచేతనే కొన్నిజరిగినవి. కా వున ఇకముందైనను నిట్టివిజరుగకుండ జాగ్రతవ హించుటముఖ్యము. వలచి వరియించుట ప్రతివా రికిని అంగీకారయోగ్యమే గాని తనయిచ్చవచ్చిన ప్పుడెల్ల యిచ్చవచ్చినయువతిని పెండ్లియాడి, మొ దటపెండ్లాడినవారిని సగముకాగినసోదాబుడ్డి వలె విడిచిపెట్టుటకన్న నీచమగుకార్యము వే రొకటియుండబోదు. ఈనాడునాయకులమని చెప్పుకొనువారిగృహములందే, వారిప్రోత్సాహ ముచేతనే, విశ్వవిద్యాలయములందు ఉన్నతవి ద్యనభ్యసించుయువకులే ఇట్టికార్యములానరిం చుట మిగులగర్హింపదగినది. కామసంతృప్తి వి వాహముయొక్క ముఖ్యోద్దేశ్యములలోనొకట టియేకాని స్త్రీని కేవల భోగ్యవస్తువుగాజేయు టమానవత్వముకాదు. ఇందువలన నేడెందరో యువతులు మానసికముగ, దైహికముగా నైతి కముగకుంగి, కృశించికుమిలిపోవుట మిక్కిలి వి చారకరము. విద్యార్థులగుయువకులే నాయకుల మని చెప్పుకొనుపెద్దలే ఇట్టికార్యములానరించు ట మరియుసంతాపకరము.

వివాహములవలన వార్థికముగ ఎన్నియో కు టుంబములు క్షీణించిపోయినవి. ఇందుకు అతివ్య యదుర్వ్యయములే కారణములు. కొందరుఆస్తినివి క్రయించి, ఋణమొనరించి ఇటివ్యయమొనరిం చుట మిక్కిలివిపరీతము భోగముమేళములయా చారము మనరాష్ట్రమున, ఇంకనుఅంతరింపకుం డుట హృదయవిదారకమగువిషయము సంభావ నలనియు, దక్షిణలనియు, పనిపాటలులేక, సం ఘమునకునృత్కమునకు పట్టిన చీడపురుగులగు (Social parasites) బ్రాహ్మణులకు, వైష్ణ వులకు, అమితముగా వ్యయముచే యుట యుక్తముగాదు. వధూవరులకు వెలగల వస్త్రములను, ఆభరణములనుఅర్పించుటకు వివా హమునకువచ్చిన బంధువులకెల్ల కట్నములనిచ్చు టకును వ్యయము మనముఎంతయో తగ్గింపవ చ్చును, ఇదేవిధముగా, బంధువులు వధూవరులకు కట్నములచెప్పుటయు నొకదురాచారమే. అ వసరముగానిట్లు ధనము వెచ్చించుటకుబదులుగ గ్రామములు, బీదలకుఅన్నదానముచేసియు వారి కిపనిపాటలుకల్పించియు, పేదవిద్యార్థులకు స దుపాయములజేసియు, ప్రజాహితకార్యములొన రించుసంస్థలకు సహాయముజేసియు, దేశోపకా రమొనరించిన యెంతబాగుండును.

వివాహసమయములందు స్త్రీలఋణ్యము వి పరీతముగ ప్రకటింపబడి ఆదరింపబడుచున్నది. నగలని, వాహనములని చీరలని, సింగారమని, పూర్వాచార పరాయణులగు స్త్రీలు తమభర్తలచెబుణపత్రములవ్రాయించి స్థిరచరాస్తు లనువిక్రయింప జేయుచున్నారు, అయిదుదినముల వివాహములమనక కొంతకాలమునుంచెవచ్చుచు న్నయాచారము, మనపెలలో అయిదుదినముల ఈహడనడిపించ బడిశేషుడేసమర్థుడు, ధనవ్య యము, కాలవ్యయము, నిద్రాభంగము (కొన్ని సందర్భములలో నిద్రసంపూర్ణముగ లేకుండుట) సకాలమునకు భోజనములేకపోవుట తప్పలితము గాఅనోగ్యముచెడుట మనపూర్వాచార వివాహ ములయొక్క ముఖ్యలక్షణములు. ఇకనీవివాహాల యందలిఅసభ్యప్రవర్తన వచింపరానిది. అసలు, పోకలుఅందుకొనుట మొదలగు దురాచారముల నెంతత్వరగానిర్మూలించిన నంతమేలు. అసమ యములందుపరస్పర పరిహాసములకై విన్యోపహీ నలునగుపల్లెటూరిపద్యముల వేడుకపాటలుకొన్ని జావళీలకన్న అధమములు తరుణవయస్కులై, పవి త్రవివాహధర్మబద్ధులుగానున్న యువతీయువకులు విననయోగ్యములు. ఇకబాల్యవివాహములమాట చెప్పనవసరమేలేదు, వరశుల్కము, కన్యాశుల్క ము, మనరాష్ట్రమున మితిమీరి పోవుట మిక్కిలి విచారింపదగినవిషయము, ఈవిధముగామన వివా హకాండమందు సంస్కరింపదగిన విషయములెన్ని యోగలవు. నిజాంరాష్ట్రాంధ్రులు ఈవిషయమై చక్కగనాలోచించి, తగినరీతిగాసంస్కరణప్రయ త్నముసాగించుట, వారిముఖ్యకర్తవ్యము.

త్రాగ నీరులేక తల్లడిల్లుట

బ్రాహ్మణపల్లి 3-౩-౪౦ ఫ.

ఈగ్రామము అత్రాపుబల్దాజిల్లాలో చేరినది. బీబీనగరమునకు నాలుగుమైళ్ళదూరమున కలదు. ఈగ్రామములో చేదుడుబావులులేనందున వూరు వెలుపల ఒకమైలుదూరముననున్న పెద్దబావిలో యీగ్రామస్థులమందరము నీరు తెచ్చుకొనుచుంటి మి. ఇప్పుడుఈబావిలో నీరులేక ఒకమూలన చెలి మతవ్వి నీరుతోడుకొని ఒక్కొక్కబిందెనింపె వరకు నాలుగునిమిషములకాలముఅవును. ఇట్లు ఒకరితరువాతనొకరు ఉదయమున ౬గంటలకు కొనసాగి, పదకొండు గంటలవరకును సాయం త్రము మూడుగంటలకు కొనసాగి రాత్రి రేడుగం టలవరకును నీరుతెచ్చుటకే సరిపోవును. తతిమ్మ కాలముగృహకృత్యములకే సరిపడును. ఇగబీద ప్రజలముఎలాబ్రతుకుటయెప్పుడు? రేపకో పకటి రెండుబిందెలనీరుతెచ్చుకొని గృహస్థుల మందర ముఅట్టినీరును బంగారువలె కాపాడుకొనుచు, జీవితముగడుపుచున్నారము. చైత్రవైశాఖ మాస ములలో రేమిఅగునో యెవరికెరుక? ప్రభుత్వము వారుయిట్టిబీదప్రజలపైన అనురాగముతో తగు వసతుల నేర్పాటుచేసి కరువు బాధనుండి తొల గించగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
గ్రామప్రజలు


బలహీనమైన బిడ్డలకు

డాంగ్

బాలామృతము

పుష్టియును, బలమును,

ఆరోగ్యము నిచ్చును



భాగ్యవంతులు గండు

నిజాంరాష్ట్రమున ప్రకటింపబడు ఏకైక వ్యవసాయసంచిక

హైదరాబాదు ఫారమర్

ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూభాషలలో కలిసి ప్రకటింపబడును

దీనికి చందాదారులై

వ్యవసాయాభివృద్ధికి, పైరులమొక్కల చీడలు, పురుగులబాధలనుండి రక్షించుకొనుమార్గముల తెలుసుకొనుడు. ఎక్కువధనమును సంపాదించుటకు ఎట్టివ్యవసాయపద్ధతుల నవలంబించవలెనో, ఎట్టివిత్తనము లుపయోగించవలయునో తెలుసుకొనుడు.

హైదరాబాదు ఫారమరు

తమకు యీవిషయముల నన్నింటిని విశదపరచగలదు

యీవిషయ పరిజ్ఞానము తమకు ఐశ్వర్యముచేకూర్చును

సంవత్సరముచందా పోలీస్సు 3/- మాత్రమే. వి.పి.చార్జిలు వేరు. ఎసోసియేషను సభ్యులకు యీ సంచిక ఉచితము. సభ్యత్వచందా సంవత్సరమునకు రు 5/- మాత్రమే.

యీకింది యీక్రింది విలాసమునకు వ్రాయుడు:-

గౌరవకార్యదర్శి,

హైదరాబాదు ఫార్మింగ్ ఎసోసియేషన్

మ.ఘు.వ. నిజాంప్రభుత్వ వ్యవసాయశాఖ, హైదర్‌గూడ, హైదరాబాదు-దక్కను.

దక్కన్ యిన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
అధ్యక్షులవారి సముఖమునకు
బెజవాడ

అయ్యా,

పాలసీ నెం. 1722 మరియు 1768 ల
క్లెయిము విషయము

కీ. శే. మాపినతల్లి పాపమ్మగారికి సంబంధించిన పై రెండు పాలసీల క్లెయిము మొత్తము రు 2000/-లు నాకుముట్టినవని సం తోషపూర్వకముగా తెలుపుకొనుచున్నాను. క్లెయిము కాగితములు త్వరలో విచారించి పైకమును చెల్లించినందుకు వ్యవస్థాపకులకుమా కృతజ్ఞతలు. కంపెనీకి ఎల్లప్పుడు జయముచేకూరుగాకయని కోరు చుచున్నాను.

(సం) ప్రేంకుమార్
వారసుడు
నిజాంరాజ్య ఆర్యప్రతినిధిసభకు గౌరవపర్యవేక్షకుడు

దక్కన్ అస్యూరెన్సుకంపని లిమిటెడ్, బెజవాడ

అకర్షణీయమైన నవీన భీమాపద్ధతులు. పెట్టుబడిసొమ్మునకుగాను భద్రత యున్నా, పట్టాదార్లకు హామీయున్న, క్లెయిములు, శీఘ్రముగా పరిష్క రించుట మున్నగు ప్రత్యేక సౌకర్యములు గలవు.

మీజీవితమును యిదివరలో భీమాచేసుకొని యున్నారా? లేనిచో నేడే భీ మా చేసుకొనుడు. ఆలసించినచో మీజీవితము భీమాచేసికొనుటకు అర్హత లే క పోవచ్చును.

కావలెను:—ఆంధ్ర మరియు నైజాము రాష్ట్రములందన్ని జిల్లాలలోను న్నా ఏజంట్లు కావలసియున్నారు. మంచిపలుకుబడి, సమర్థతగలవారికి ప్రో త్సాహకరమును శాశ్వతమగునట్టి షరతులపైన ఏజన్సీ ఇవ్వబడును.

పూర్తివివరములకుగాను ఈదిగువ నుదహరించిన అడ్రసుకు వ్రాసినచో బడయగలరు.

దక్కన్ అస్యూరెన్సు కంపెనిలిమిటెడ్ హెడ్ ఆఫీసు బెజవాడ	వి రామప్పరెడ్డి, దేశముఖ్ ఏజంటు, దక్కన్ అష్యూరెన్సు కం.లి. (నైజాము రాష్ట్రమునకు) మునగాల రాజాగారి బంగళా, ఫతేమైదాన్ లేను స్టేషనురోడ్డు హైదరాబాదు దక్కన్

మకరధ్వజరసాయనము

ఆయుర్వేద మందులలో ఇంతకంటె గొప్ప విలువగలమందేదియు లేదు. ఇది కుదుర్చలేనిరోగము ఈసృష్టిలో లేదు సరికదా గొప్పవిశేషమే మనగా 100 సంవత్సరములవరకుఆరోగ్యవంతునిగా జేయును.

ఈశ్వర సాక్షాత్కారసిద్ధుడు త్రికాలవేదిసిద్ధనాగార్జునకృతము. స్వర్ణరజితలోహములు కాదిభస్మసమ్మిళితము. ఈమందుసేవించినవారు "బహువధూ వారీం రమతేధృవం" యనిచెప్పినది సార్థకముగా అంగదౌర్బల్యము శుక్లనష్టము. మూత్రములో పోవుట, స్వప్నస్ఖలనమునపుంసకత్వము పో గొట్టి అనదినము అనేకమంది భార్యలతో "యావద్యౌవనసంగసుభోగభాగ్యం" యన్నప్రకారం కామభోగ మనుభవింపగల శక్తిని గల్గించుటయే గాక "వృద్ధోపిలభతేసుతం" వృద్ధులైనప్పటికి దంపతులిరువురు పూర్వపు యౌవన దశలోవలె నిత్య కామసౌఖ్యమనుభవింపజేసి వంధ్యత్వమును పో గొట్టి నిస్సంశయముగ సంతానప్రాప్తిగల్గించును ఇతరమందుల కెన్నిటికినిమదరని దీర్ఘవ్యాధులు, అతిమూత్రము, మధుమేహము అజీర్ణ పరిణామ శూల, జలోదరం, వాతంపెరుగుట, కడుపుపెద్దదగుట, ఆమవాతం, కీళ్ళన్నియు నొప్పులు, వాపులు పక్షవాతం, మూతి వంకరపోవుట, సుఖరోగ ములచే రక్తముచెడుట, సవామేహము తిమ్మిర్లు, మేహవ్రణములు, మచ్చలు, పొడలు, పుండ్లు క్షయ ఉబ్బసం, అండవృద్ధి, వరిబీజం, అండపుర దలు, రాత్రి నిద్రపట్టకుండుట, స్వప్నములు, కడుపుబ్బరం, మూత్రవ్యాధులు, కడుపుకొరకపట్టుట, గుండెలుకొట్టుకొనుట, అర్శస్సు, భగంద్రం, అపస్మారం గండమాల గళగండమాల, జ్ఞాపకశక్తితగ్గుట, స్త్రీలకు బహిష్టినొప్పి, సరిగా ప్రతిమాసం బహిష్టుకాకుండుట, కడుపుపెద్దదై స్థూల్యముపెరుగుట, గ ర్భముగలుగకపోవుట, గర్భస్రావ ప్రతిదినిశిశువులు పోవుచుండుట మూత్రస్థానములో గడ్డలు, మర్మాంగము పెరుగుట, పుండ్లు, యోనిపు రొంపు ప సుపు శ్వేతం కుసుమరోగము నసముకోగము తెలుపొక్కు అతిలేసంతుట, హిస్టీరియా, కాకిసోమ్ము, పచ్చికేశ్వలు, పిశాచగ్రహాలక్షణములు, పిల్లల కి వచ్చెడి స్వవ్యాధులు, కడుపులో నీళ్ళుపెరుగుట, తోరి తలను, అజీర్ణవిరేచనములు జ్వరము, ఎల్లప్పుడు ఏడ్చుచుండుట, కొల్లుచేయుట స ర్వమైకడుప తల పెద్దదగుట, ఇతరవైద్యములు లోబడిలొంగని దీర్ఘవ్యాధిరోగములన్నిటినిపోగొట్టి సంపూర్ణారోగ్యమును గల్గించుటయే గాక ఆజీవావ్యవస్థితిని "అమోఘ వచనానుసారం శతాయుష్కరం ధృవం" నూరుసంవత్సరములు యువ్వనవంతముగ జీవింపగలుగుటలో ఎంతమా త్రము సందేహింపవలెనని గ్యారంటీగల 2 మండలము 40 దినములకు రు15-0-0 వి.పి. 0-12-0 అ. జనాలుపర్శిలుపంపబడును.

డాక్టర్ రత్నంఅండ్‌సన్సు మెడికల్‌హాల్ 252 బి ముసలకేట హైదరాబాదు (దక్కన్)

డాక్టర్ స బ్రహ్మణ్యం బ్రాంచి:- మనోహర్ సినిమాఎదుట-సికింద్రాబాదు.

వి. పి. గా తెప్పించుకొనువారు హైదరాబాదుకు వ్రాసుకొనవలెను.

మేము మిమ్ములవిడచినా, మీరుపమ్ముల విడచే ట్టులేదు

పద్మశాలి యువకసంఘాధ్యక్షునికి సమాధానము

బొంబాయి పద్మశాలియువకసంఘము యొక్క అధ్యక్షులు "గోలకొండ పత్రిక" యొక్క విక్రమ సం॥ ఫాల్గుణ శు॥ ౧౨ నాటిసంచికలో నాపేర వ్రాసినబహిరంగలేఖ నేనుచదివి కిష్టమాచారి గారిని పిలచివిచారించగా, వాసుదేవర రథమునకు చందాప్రోగుచేయుటకు బొంబాయి పోయినకాలమందు నా (హనుమంతరెడ్డి) పేరుచెప్పి శాలివాండ్లవద్ద చందావసూలుచెయ్యలేదనెను కానివాకువీరిమాటపై విశ్వాసముతక్కువ చందాప్రోగుచేయుటలంచి ఈకిష్టమాచారిగారు బహుశా ఇట్లాటిపనిచేయవచ్చును. నేనుమాత్రము తీవ, పేదశాలె, చాకలివాండ్లవద్ద చందావసూలుచేయుమనిచెప్పుట శుద్ధఅబద్ధము.

రెండవసంగతి మీరిట్లువ్రాసినారు:—

"నిజామురాష్ట్రి వెట్టిచాకిరీలకు భయపడి బ్రతుకలేక బొంబాయివచ్చి మీబోటి సంఘసూధారకులుదేశభక్తులు ఇట్లుఆజ్ఞయిచ్చుట న్యాయమా!" మీవ్రాతవలన మాగ్రామము (చవటపల్లి) శాలివాండ్లుమాకుచేసెవెట్టిచాకిరీలను తప్పించుకొనుటకే బొంబాయిపోయినట్టు పత్రికాపాఠకులకర్థమగుతుంది. ఇదినిజముకాదు, ఇంకను అన్యాయము మాగ్రామశాలివాండ్లచేత మేమేవిధమైన వెట్టిచాకిరిచేయించుకొనుటలేదు మీకుమామాట నిజమనితోచెనాసరే. సంఘముకలుగువరకు మీసంఘముపైనుండి ఒకరిని చవటపల్లిమట్టుకుపంపి మాశాలివాండ్లను మాతల్లిదారులవలన కలిగే నష్టకష్టములుగుర్తెరుగవచ్చును. వచ్చేవారికి రానుపోను వ్యయాదులన్నీ మేముభరించుటకుసిద్ధముగున్నాము. సంఘమువారుకోరినవరకు ముందుగపునిఆదిరు పంపనున్నాము.

ప్రాచీనపద్ధతినిబట్టి గతకాలమందు అన్ని జాతులవారు మాతల్లిదారులకు సహాయపడ్డమాట నిజమే కానిపోదాకాలముమారిపోయినది. మేముకూడ కాలానుకూలరూపమేధరించినాము మేముమాబదకామినిగురించి మిమ్ములవిడచినాకాని మీరుమమ్ములవిడవిపెట్టుట లేదు. ఇదియున్నమాగ్రహచారమే.

తాటికొండతాలూకా రైతుల దురవస్థ

అసత్య ప్రకటన ఖండన

ఈ సంస్థానము పురాతనమునుంచి ధర్మవంతువారిసమస్థానము. ఇది రాజశేఖరరాజబహద్దరుగారి యేలుబడిలోవుండి, వారిఅనంతరం కొంతకాలమువరకు వారసులేర్పాటుకాక, యీనాటికి రాజాగా శ్రీమంతురాజమహారాజ ధర్మకర్తబహద్దురుగారు ఏర్పాటుఅయినసమాచారం సర్వజనులకువిదితమే. ఇదిమాకందరకు చాలా సంతోషము.

శ్రీవారి దర్శనలాలకులమై తాటికొండ తాలూకాకుచేరిన గ్రామస్థులము ఒకగోసభచేసి మహారాజాగారిని తాటికొండకు ఆహ్వానించుటకు తహశీల్ దారుగారినిప్రోత్సాహపరచితిమి. ఇందులకు స్వార్థపరులెవ్వరో మాసంతోషకార్యములను విఘ్నపరచుటకు తాటికొండతహశీల్ దారుగారిని అపవాదమునకు లోనుచేయుతలచి ౬ ఫిబ్రవరి సన్ ౧౯౪౧ యువనాటి గోలకొండపత్రికలో తాటికొండతాలూకారైతులతో తహశీలుదారుగారు. యీ రతుద్యోగస్థులు బలవంతముగా చందాలువసూలుచేస్తూవున్నట్లును, అందువల్లరైతులు చాలాశ్రమలపాలైనట్లును వ్రాయించినారు ఈ వ్రతనిశ్చయముగ అసత్యము తాటికొండతాలూకారైతులతో యేఉద్యోగస్థులుకూడ బలవంతముగా చందాలు వసూలు చేయలేదు.

ఇట్లు
వెంకటరామారెడ్డి దేశ్ముఖ్.

మాసంఘములోచేరిన స్వార్థపరులతో మేమాపేక్షించేదంతే—ఏమనగా, తెలిసితెలువని నవయువకులిట్లాటి తెలిపోనిపిచ్చి 'పైవ్రాసినవెట్టిచాకిరి' వ్రాతలువ్రాయకుంట తగుదృష్టి ఉంచగలరు.

మీఅభిప్రాయానుసారము మీబహిరంగలేఖకుమేమిచ్చే ప్రత్యుత్తరము ఈ"గోలకొండ పత్రిక"లో ప్రకటించితిమి.

ఇటు,
కేతిరెడ్డి హనుమంతరెడ్డి,
చవటపల్లి.

నిరుత్సాహకర సంఘటన

ఓరుగల్లుజిల్లా ద్వితీయమహాసభ

ఈదుల పూసపల్లి, ౯-౬-౫౦ ఫ.

ఉత్సాహకరమువ మధిరతాలూకాసంఘము తిరపువ వారముదినములకుముందు పదియారుమంది స్వచ్ఛందసేవకులనుపంపితిని ప్రతియూరనుంచి ప్రతినిధులరాకకై ప్రచారముచేయబడెను. మధిరతాలూకాసంఘ ప్రచారపత్రములన్నియు మహాసభలో నివేదించుటకు తీసుకొనిపోబడెను. ౮ రా-౬-౫౦ఫ నాడు పదకొండుఘంటలకే ప్రతినిధులలో గుసగుసలబయలుదేరెను రానున్న ప్రతినిధులు అనవసరముగా వ్యయమునకులోనుగాకుండనిరుత్సాహకరసంఘటన తెలుపబడెను. నాలుగుఘంటలకు నాయకులు మహాసభాస్థలమునకు అరుదెంచిరి. జైజైధ్వానముతో నాయకులకు స్వాగతమివ్వబడెను. ఆటుపిమ్మట అధ్యక్షులవారు యీవిధము గాప్రకటనచేసిరి

ప్రభుత్వమువారు ఒసంగిన మరాసీలాలోని డవనియమము అధ్యక్షోపన్యాసము మరియు తీర్మానములు ముందుగాతగినంతవ్యవధితో జిలాధికారికి సెన్సారుకొరకుపంపవలయునని వుండుటచేత అసమ్మతితెలుపుచూమహాసభను విచారసూచకముగా రద్దుచేసితిమనియు నేను యింకను ద్వితీయమహాసభకు అధ్యక్షుడను కాలేదనియు శాంతమువహించివున్నచో ప్రభుత్వము వారుమహాసభను జరుపుటకు యీషరతులకులోను కావలయునని ఆంధ్రచేసినమరాసీలాచదవబడెను ఉత్సాహపూరితులగు ప్రతినిధులందరునిలబడి రెండునిమిషములు విచారసూచకముచేసిరి. తదనంతరము ఆహ్వానసంఘమువారు స్థానికాధికారుల వలన యిబ్బందులనుతెలుపబోయినను నివారింపబడెను

ఇట్లు
మిర్యాల నారాయణ గుప్త,
సంఘకార్యదర్శి

హోలీ పండుగ

ఈశ్వరాలయములో వేశ్యాసరసాలు

మహబూబునగరం, ౯-౬-౫౦ ఫ.

ఈనగరములో కొందరు హోలీపండుగ కడు వైభవముగాజరుపుచు వసంతమాడి పౌర్ణమిరాత్రి కామదహనము చేసి, మరుసటిరోజు ధులండిఆడి గడ్డికాకారంగ ఎర్రరచినపాడెను తీసుకొనివెళ్లి ప్రతివారితో చందాప్రోగుచేసి బ్యాండ్ యుక్తంగా బావికివెళ్లి స్నానముచేసివచ్చుటాడుక. సాయంత్రము మిత్రబృందముఒకచోచేరి మిఠాయి తెచ్చుకొని తిని సంతోషము పొందుచుండిరి.

ఈసంవత్సరముకూడ చందలను బాగుగా ప్రోగుచేసి ఇరువదైదు,ముప్పదిరూపాయిలు కూర్చిరి. కొన్ని బోగులు,ఫ్రట్లను తీసుకొనివెళ్లి బావిదగ్గరపంచి స్నానముచేసివచ్చిరి. నేటిసాయంత్రి ౬ఘంటలకు ఒకవేశ్యనుపిలుచుకొని ఈ మిత్రబృందమంత రామమందిరముయొద్దనుండు శివాలయములోచేరి సభసాగించిరి. అచ్చట ఆ వేశ్యయొక్క నృత్యజరిగెను కొందరుధనవంతులు ఆవేశ్యను తొడలమీద కూర్చుండబెట్టుకొని ముద్దులుగొనుచు తనుపన్నపైనిడుకొనిన రూపాయిలనెత్తుకొనివర్షవగావించిరి ఈశ్వరాలయమును భక్తిశ్రద్ధలేక ఎన్నియో అనాచారములజరపిరి

దారినపోవుచుండిన ఒకపెద్దమనిషి ఇదిచూచి సహించలేకపోయి ఈలాటిదేవస్థానములో ఇట్టి అత్యాచారములు జరుగకూడదనివాదించిరి. వారిని కొందరుకొట్టప్రయత్నముచేసిరి. మరికొందరు వారిని 'ట్రైనాడని' ఇస్తైకోసాచేయు ప్రయత్నించుచున్నారు- ఏరీతిగానైన మహబూబునగరం ఉడికిపోవుచున్నది- ప్రతి అంగడిలో నదే ప్రశంస.

ఇట్లు
ఒక హిందూ మతాభిమాని.

హూళీనగరకీర్తన

సదాశివపేట మార్చి౧౨

ఇక్కడ ఈసంవత్సరము ఫాల్గుణ శు॥౧౫లు బుధవారం పద్మశాలియువకసంఘమువారు హోళీలోమట్టి, బురద, రంగుమొదలగునవి చల్లరాదని యీ అక్కచెల్లెండ్లను బూతులాడరాదనియు ప్రబోధించుకీర్తనలుతయారుచేయించి, వాటిని బాలురకునేర్పించి, వారిచేపాడించుచు పంక్తులుగా నడిపించిరి. పురజనులందరుమెచ్చుకొని, మట్టి బురద రంగుల వాడకమువానిచేసి నగరకీర్తనలో పాల్గొని ఈ రీతి ప్రవర్తించిరి ...

పాపన్ విశ్వనాథరావు
సంఘ న్యాయవాది

కోరింతదగ్గు

కుటుంబవృద్ధికి ఆధారులైన పిల్లలను ప్రతిసంవత్సరము వేలకొలదిగా రాత్రింబవళ్లు బాధించి. తన పొట్టను బెట్టుకొనుచున్న భయంకర రోగము "కోరింతదగ్గు" నుండి పిల్లలను రక్షించి ప్రాణదానము చేయుటకు విశేష వ్యయప్రయాసలతో కనిపెట్టబడియున్నది.

"స్టాక్సువారి 'హూపింగ్ కాఫ్ స్పెసిఫిక్'"

మందు ప్రారంభించిన మూడవరోజునాటికి వాంతులుగాని, ఆయాసముగాని దొక్కలు ఎగురవేయుటగాని లేక బిడ్డలకు యథాప్రకారమైన ఆరోగ్యము గలుగును. రాత్రిళ్లు నిద్రాభంగము గలుగజేయదు.మూడుమాసములు చికిత్స అక్కరలేదు

దొరుకుస్థలములు

హైదరాబాదు: కింగ్ అండుకంపెనీ, అఫ్జలుగంజు
సికింద్రాబాదు: సీ- మూల్ చెంద్ అండ్ కో స్టేషన్ రోడ్
వరంగల్: రవ్వా లింగయ్యగారు, చౌరస్తా
కొత్తగూడెం: పేమ్రోజ్ బైరాంజీ, అండుకో ఖమ్మంమెట్టు
కావేటిబాలయ్య అండుసన్స్ తయారుచేయువారు.
(జి. యస్. స్టీర్సు అండు కంపెనీ మదరాసు

మహా భృంగామలక తైలము

మా భృంగామలక తైలముతో అభ్యంజనము చేసినను, నశ్యముచేసినను, కండ్ల మంటలు నీరుగారుట, కంటిపైల, చెవిలో గాలిపులు, ఉష్ణాధిక్యముచే నిద్రలేమి, అపస్మారము, వాతములు, రక్తపిత్తము, కాళ్లు చేతులు మంటలు, శమింపజేసి, వెంట్రుకలను పట్టుకుచ్చువలె పెంచును.

సుమారు 30 చుక్కలు తలకు. 30 చుక్కలు అరకాళ్ళకు మర్దన చేయవలెను అంతకన్న వాడరాదు. వెల 4 ఔన్సుల సీసా రు 1-0-0

ఆయుర్వేదిక్ కెమికల్ వర్క్సు

ప్రొప్రైటర్: ఆయుర్వేదభూషణ, కె. మహాలింగప్ప,
ఫరఖ్ నగర్ - N. SR.
మెడికల్ అండ్ జనరల్ స్టోర్సు లిమిటెడ్, సికింద్రాబాదు

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఫాల్గుణ బ॥ ౮

గురువారము

విద్యాశాఖ

మన రాష్ట్రములోని విద్యా స్థితిని గురించి తెలుపుచు ౧౩౪౯ ఫసలీ సంవత్సర నివేదికను ప్రభుత్వము వారు ప్రకటించినారు. అందలివిషయాలు గమనించిన మనకు కొన్నివిషయములు చర్చనీయముగా కనబడుచున్నవి.

నివేదికా కాలములో విద్యాశాఖ వారు కొన్ని క్రొత్త విషయములను ప్రవేశపెట్టినారు అది ప్రశంసనీయము. సెకండరీశాఖ విద్యలో మార్పు చేసినారు. ప్రాథమిక తరగతులలో క్రొత్తప్రణాళికను ప్రవేశపెట్టినారు. లోకల్ ఫండుపాఠశాలలను సాహీంబళ్లనుగా మార్చినారు. ఏడేండ్ల విద్యాప్రణాళికను సిద్ధముచేసి ప్రారంభించినారు. ఈప్రణాళిక ప్రకారము ౧౦౦౦మందికన్న మించిన జనసంఖ్యగల ప్రతిగ్రామములోను ఒకబడిని తప్పకుండా ఏర్పాటుచేయగలమని తెలిపినారు. కాని ఇందలివిశిష్టత మాత్రము మాకు సరిగాబోధపడలేదు. ఎందుకనగా మొత్తము రాష్ట్రములో ౨౧౭౩౦ పల్లెలున్నవి. అందు ౫౦౦కన్న తక్కువజనసంఖ్యగల గ్రామాలు ౧౭౨౨౦౧ న్ని, ౫౦౦ నుండి ౧౦౦౦వరకు జనసంఖ్యగల గ్రామాలు ౫౪౭౯ న్నికలవు. ౧౦౦౦ మందికన్న మించిన జనసంఖ్యకల గ్రామాలు ౩౭౯౦ మాత్రమే. ఈ లెక్కలో నూటికి ౪౨ పాళ్లభాగమైన జాగీరుఇలాఖా కూడా చేరినది. వాటిలెక్క తీసివేసిన ౩౭౯౦ కన్న తక్కువ గ్రామాలే మిగులును. మరియిప్పుడో మొత్తము రాష్ట్రములో ౫౨౨౪ బళ్లుకలవు. కావున బళ్లసంఖ్య అంతగా పెరుగుటకు అవకాశము కానరాదు. ౫౦౦ నుండి ౧౦౦౦వరకు జనసంఖ్యగల గ్రామాలను ఈ ప్రణాళికలో కలుపుకొనుటయే ముఖ్యాదర్శముగా నుంచుకొనవలెనని మేము ప్రభుత్వము వారితో మనవి చేసుకొనుచున్నాము. అంతేకాదు. ౫౦౦కన్న తక్కువగ్రామాలలోను సహాయక పాఠశాలలను ఏర్పాటుచేయించవలెను. ఈవిధముగా చేయకున్న విద్యావ్యాపకముకానేరదు. మన ఆదర్శము ౧౦ఏండ్లలో నూటికి౫౦మంది కన్న హెచ్చు విద్యావంతులను సిద్ధముచేయుటయై యుండవలెను. ఇది క్రొత్తయైనట్టి, అపూర్వమైనట్టియు, అసంభవమైనట్టియు మచ్చట కాదు. తిరువాన్కూరులో ఇప్పుడు ఇంచుమించు ఇదే సంఖ్యలో విద్యావ్యాపక మైయున్నది.

రాష్ట్రములో ఖాస్గిబళ్ల సంఖ్య ౧౧౭౪మాత్రమే యున్నది. పూర్వము ౧౩౩౩ ఫసలీలోనుండిన సంఖ్యలో ఇది మూడవ భాగము కూడ కాదు. ఎంతవరకు ఖాస్గీబళ్లకు ఏమాత్రమును ఆటంకములేకుండా అనుకూలత ఏర్పాటుచేయరో అంతవరకు విద్యావ్యాపకము కానేరదనియే మా అభిప్రాయము ప్రభుత్వమువారును ఖాస్గీబళ్ల గష్తీవిషయములో పునరాలోచన చేయుచున్నారని యానివేదికలో తెలిపి నందులకు వారిని మే మభినందించుచున్నాము.

కళాశాలలుకాక తక్కినబళ్లపై నివేదికాకాలములో ప్రభుత్వమువారు ౪౪ లక్షల చిల్లరరూపాయీలు వ్యయముచేసినారు.

గ్రుడ్డివారికి, చెవిటివారికి, మూగివారికి విద్యచెప్పించుట అనవసరమని తోచుచున్నది. దేశ మంతటను నిర్బంధ విద్యా విధానముండినచో కాని ఈపద్ధతిలో అర్థముండదు. మూగ, గ్రుడ్డి,చెవిటివారుకాని లక్షలజనులకే విద్యలేనప్పుడు ౧౦మంది మూగి, గ్రుడ్డి వారిపై ౨౦౦౪ రూపాయీలు వ్యయముచేసివిద్యాప్రయత్నముచేయుట లాభకారికాదు.

ఇంగ్లీషు హైస్కూళ్లలో ప్రతివిద్యార్థిపై ౧౫౬రూపాయీలువ్యయముచేయుటను తెలిపినారు. కాని ఖాస్గీ హైస్కూళ్లలో ప్రతివిద్యార్థిపై ౧౦౪రూపాయీలు మాత్రమే వ్యయముచేసినారు సర్కారీ పాఠశాలలో ఖాస్గీపాఠశాలకన్న ౧౫ అంతల వ్యయము హెచ్చుగాయుండుట యేల? ఈవ్యయము అపారముగా కనబడుచున్నది. తగ్గించవలసి యుండును.

ప్రాథమిక శాఖలో పల్లెటూళ్ల బళ్లలో చేతిపనుల బోధనుపర్పాటుచేయుట చాలా ప్రశంసనీయము దీనిని బాగుగా ప్రచారములోనికి తేవలెననిమేముమనవి చేసికొనుచున్నాము.

మతసంబంధమగు పాఠశాలలు ౨౧ అనిన్ని, అందు సంస్కృత పాఠశాలలు ౫ అనిన్ని వీటికి ౫౭౯౪ రూపాయీలు ప్రభుత్వమువారు సహాయము చేసినారనియు నివేదికలో తెలిపినారు. “౫౯ సంస్కృత పాఠశాలలకుకూడ సహాయము చేసినాము”అని తెలిపినారు. కానివాటికి ౪౪౪ రూపాయీలు మాత్రమే అనుగ్రహించినారు. ఇదిఒక సహాయములో లెక్కకు వచ్చునట్టి మొత్తము కాదు, ౫౭వేల ౯౬౩లో ౪౪౪ రూపాయీల దానము ౫౯వైదిక పాఠశాలల కిచ్చినారనిన అది చెప్పుకోదగినంతటి అంశము కాదు.

మొత్తము పై నివేదిక ప్రశంసనీయముగా ఉన్నది.

—

కల్వారాల

ఆంధ్రమహాసభాధ్యక్షులవారి రాక

ఆంధ్రమహాసభాధ్యక్షులైన శ్రీయుత మందుముల రామచంద్రరావుగారిఆ హ్వానముపై కల్వారాలలో ౧ ఆర్డి బెహష్టు నాడు సాయంత్రం ౫ గంటలకు బహిరంగసభ సమావేశపరుపబడెను. వనపర్తి, గోపాలపేట, గద్వాలసంస్థానప్రజలు సభలో పాల్గొనియుండిరి. ఇది జాగిరు రైతులసభయగుటవలనదేమ శ్రీయుత కులం చిక్కపల్లి రామచంద్రరావు జానంపేటి సత్యనారాయణ చిక్కపల్లి శ్రీకాంతరావుగారలు అగ్రోస్యమును వహించి, ముఖ్యముగా జాగీరు సమస్యలనుగురించి ఉపన్యసించిరి. తర్వాత అధ్యక్షులవారు ప్రబోధము గావించిరి మొత్తముపై సభ జయప్రదముగా ముగిసెను.

—

మురాషాలోవిద్యార్థి విడుదల

హైకోర్టువారితీర్పు

హైదరాబాదు (దక్కను)మార్చి౧౭

౧౯౫౭సాలో వందేమాతరం విషయమైఆందోళన జరిగియుండెనుగదా దానిసందర్భంగా కేషియుంచినఒక అభియోగములోన మహదేవసింగుఅనువిద్యార్థి ౫౧౦వ దఫాక్రింద రెండుఅంశాలకై ఒక్కొక్కదానికి ౫౦౦లవంతు ఒక్కసంవత్సరానికి జమానతు చెల్లించుమనట్లుతీర్పుచేయుబడెను. ఈతీర్పు పైమహదేవసింగున్ను పోలీసువారున్ను హైకోర్టులో మురాఫాచేసిరి.

హైకోర్టున్యాయమూర్తులగు అబుసయీద్ మిర్జాగారును, ఆర్. యస్. నాయికిగారును మహదేవసింగ్ గారిని వదలివేయుటకై ఆజ్ఞ గావించిరి పోలీసువారిమురాఫాత్రోసి వేయబడినది.

నిందితునికిపోలీసులారోపించిన ఉద్దేశ్యమన సాక్ష్యము రుజువుచేయలేదనియు, నిందితునివైపు సాక్షులు విశ్వసనీయులు కానవీలు లేదనియు నిందితుడు పన్నెండవటివారిలలో చేరకఒడికిపోయి యుండెననియు, సమ్మెకువ్యతిరేకమైనవైఖరి నేవెల్లడించెననియు, కత్తి ఎవరిదైనదిరుజువుకాలేదనియు అందువల్ల ఈసంశయాలవల్ల నిందితునివదలివేయవలెననియు ఆర్ యస్, నాయకిగారుతీర్పునిచ్చిరి.

న్యా॥ అబుసయీద్ మిర్జాగారు నిందితుడుసమ్మెకువ్యతిరేక మైనవైఖరినివెల్లడించెననియు అభిప్రాయపడిరిగాని, అభియోగములో చేసిన ఆరోపణాలవిషయమై సంశయముండుటవల్ల నిందితునివదలిపెట్టవలెననియే తలచిరి.

నిందితునిపక్షమున రామచంద్రరావు దంగాపూర్కరేగారు వాదించిరి

—

బాల విద్యాభివర్ధనీ సభ

హైద్రాబాదు (దక్కను, మార్చి ౧౩

శ్రీవిక్రమనామసంవత్సర ఫాల్గుణశుక్ల పౌర్ణమా గురువారము (మార్చి ౩ ౧౯౪౧సం) సాయంకాలము ౫ఘం ౩౦ని.లకు పైకథ సీతారాంబాగు దక్కను సంస్కృతకళాశాలలో ప్రారంభింపబడి శ్రీ పి.వి వి. ఆచార్యగారి అధ్యక్షత క్రింద ప్రసిద్ధోపన్యాసకులచే విద్యాగానయాది విషయములు ఉపన్యసింపబడెను. ఈసభ ఇదే ప్రకారం ప్రతిపౌర్ణమాస్యలలో జరుగును.

—

హైదరాబాదు సాహుకారుల కమిటీ

హైదరాబాదు (దక్కను) మార్చి౧౭:

సూడికములవల్లను సివిల్ వారెంటులపై అరెస్టులు జరుగకుండి తమను రక్షించవలెనను జాగీర్దారుల కోరిక. (ఇదియిప్పుడు జాగీరుదారులసంఘము వారిఆలోచనలోనున్నది) వల్లను నగరములోని వర్తకులకు కలిగే నష్టాలనుగూర్చియు, ఇటువర్తకుల కోరికలనుగూర్చియు ఆలోచించుటకై హైదరాబాదు సాహుకారుల కమిటీ కార్యవర్గముసమావేశమగుటకు ఏర్పాటుచేయబడినది.

సాహుకారులకమిటీని అడుగకుండ జాగీర్దారులసంఘముయొక్క కోరిక అను తీర్పుదానికి సేట్ లక్ష్మీనివాస్ గనేరివాల్ గారు సివిల్ వారెంలపై అరెస్టులుజరుగకుండతమను రక్షించవలెనను జాగీర్దారులకోరికలనుగూర్చిచేసిన ప్రకటనలో ప్రభుత్వమువారికిని ప్రధానమంత్రిగారికినివిన్నవించినారు సాహుకారులకపైఅనుగూర్చి ప్రధానన్యాయమూర్తికిని, న్యాయశాఖమంత్రికిని ఒకవిజ్ఞప్తిని సాహుకారులకమిటీవారు పంపదలచుచున్నట్లువారు సూచించినారు.

—

శ్రీనిజామాంధ్రీయ వృషసంవత్సర పంచాంగము

ఇది మెదకుజిల్లా శంకరంపేటలో శ్రీ నిజామాంధ్రీయపంచాంగ కార్యాలయమునకు సెందిన శ్రీ కటకాశ్వేశ్వరశర్మ జోషీగారిచే గుణించబడినది ఇది ప్రత్యేకముగా నిజాంరాష్ట్రమునకై గుణింపబడినది ఇందుఎప టికంటే ఎక్కువగా ప్రయాణాదులకు సంబంధించిన, అమృతాదియోగములు మొహూర్తలగ్నప్రమాణములు, ఆనందాదియోగములు మున్నగునవేకములైన క్రొత్తవిషయాలు చేర్చబడినవి.

—

ఆయుర్వేదానికి ప్రభుత్వ సహాయము

హైదరాబాదు [దక్కను) మార్చి౧౭:

ఇప్పుడు మరువ, నిజాంప్రభుత్వమువారు ఇక్కడి నిజాంఆయుర్వేద కళాశాలను, నిజాంఆయుర్వేదసదర్ దవాఖానాను తామువేర్పాటుచేసినఒకబోర్డు (సంఘము] యొక్క అధికారంలో కలిపికొనుటకు అంగీకరించి వారనియు, ఈశాఖలో ఆయుర్వేద వైద్యకశాలలకు ధనసహాయంచేయుటకును ఆవైద్యశాలలను పరీక్షించుట కుఒక అధికారిని నియోగించుటకు ఆబోర్డుకు అధికారమిచ్చినారనియు, ఇందుకైరూ ౩౫౦౦౦లు మంజూరుచేయబడినవనియు హిందూ,పజామంపెలిప్రధానకార్యదర్శి ఒకప్రకటనలో తెల్పుచు, ఇదిఆయుర్వేదోద్ధారణకు చాలకపోయినను ఇంతవరకైనమదయజూపినందుకు ప్రభుత్వమువారు అభినందనీయులనినారు. ఆయుర్వేదకళాశాలనొకదానిని, ఆయుర్వేద వైద్యశాలనొకదానిని ఒక లాబొరెటరీనిస్థాపించవలెనని నిపోయిన జనవరి ౭ ౨ తేదీలలో హైదరాబాదు హిందూ మహాసభవారు ఒకతీర్మానములోకోరినందుకును, మహంత్ పూరన్ దాస్ గారు కేఏండ్లనుండి కృషిచేసినందుకును ఇదిఫలితమని ఆకార్యదర్శి గారుప్రకటించినారు,

—

రై. జ. సర్. అగ్బర్ హైదరిగారు

రైట్ సర్ అక్బరు హైదరిగారు నవాబ్ అలియావార్ జంగు బహదరిగారితో మార్చి౧౧వ తేదిన రాత్రి ఢిల్లీకిపోయిరి అక్కడి హైదరిగారి అధ్యక్షతసంస్థానాలమంత్రుల కమిటీ ఆలోచనలు మార్చి౧౨వ తేదితోఅంతమయ్యెను. కమిటీవారిసిఫారసులు నరేంద్రమండలి స్థాయిసంఘమువారికిసమర్పించబడెను. ఢిల్లీకి సరుసికందరుహయాతుఖానుగారువచ్చి హైదరిగారితో సంభాషించిరి. హైదరిగారుఢిల్లీలో ఫెడరల్ కోర్టులో ఒకన్యాయమూర్తియగు కే. కే. సరుషాసులేమాన్ గారిపట్ల విషాదము వెల్లడించుటకై జరిగినసభకు అధ్యక్షతవహించిరి ఢిల్లీలో కౌన్సిలుఆఫ్ స్టేటు సభ్యుడగు సరుమహమ్మద్ యాకూబు గారు హైదరిగారివార్థం అసెంబ్లీలో విందుచేసిరి.

—

బ్రిటను, జర్మనీల యుద్ధ గర్జనలు

బ్రిటనులో అందరికిని పంచిపెట్టుచున్న ఒక కరపత్రంలో ఆదేశమందలి ప్రతి స్త్రీయు, ప్రతి పురుషుడును యుద్ధముచేయవలెనని కోరబడినది- జర్మనుసేనలు దిగగనే ఎర్రిగంట ప్రయోగించబడును. ఉత్తరువులను అమలు చేయుటప్రజలకునమ్మకముగ్గ అధికారులు తెలియజేయుదురు- ఉత్తరువు నిచ్చుట ప్రజలమామూలుగా పనులకుపోవలెనని చెప్పెదరు- పెద్ద సంతేవరకు పోవచ్చును మీరుఇవ్వగలిగినది తెలియ ప్రభుత్వమునకివ్వవచ్చును, ఉత్తరువు ఏదినముననైన సహాయము చేయవలదని హెచ్చరిక చేయబడినది-

మార్చి ౧౬వ తేదిన రేడియోలో బ్రిటిషు కార్మికమంత్రి బెవిన్ గారు వచ్చేనెలలో ప్రారంభముకానున్న ముఖ్యమైనపనికిగాను బ్రిటనులో ౪౧ ౪౫ యేండ్లమధ్యవ ఉండే పురుషులను, ౨౦-౨౧యేండ్లమధ్య వయసుగల స్త్రీలను రిజిస్టరు చేసికొనవలసియున్నదనియు. చిన్న పిల్లలుగల స్త్రీలను, కుటుంబబాధ్యతలు ఎక్కువగా నున్న స్త్రీలను ఈపనులకు రమ్మనగనియు తెలిపిరి హిట్లరునోడించవలెనని ప్రతివారును ప్రభుత్వమువారు చెప్పినప్రకారము సరియైనస్థలములో పనిచేయవలెనని చెప్పిరి-

మార్చి ౧౫వ తేదిన బ్రిటిషుయుద్ధ సాకాధికారి అలెగ్జాండరు గారు ఉపన్యసించుచు ప్రపంచమైన శత్రుశిక్షణదళమును ఈ ఏడు మనవారు ధైర్యసాహసాలతో ఎదుర్కొని ఎట్టికష్టనష్టములైనను ధరించవలెనని చెప్పిరి-

మార్చి ౧౬వ తేది జర్మను “వీరులదినము”పాటించుటకు బర్లినులో ఏర్పాటుచేయబడినసభ లో హిట్లరుఉపన్యసించుచు “ నేను జర్మనుసైన్యము ను మనుష్య శస్త్రసంపత్తిని విస్తారముగాపెంచితి, ౧ రంలో ప్రారంభించినదానిని పూర్తి చేయగలమను నమ్మకము తోనిశ్చయముగానున్నది మనుపటికంటె ఎక్కువత్యాగాలను ఈ యుద్ధములో చేయవలెను-

—

హైదరాబాదు బజారు ధరలు

తే ౧౫-౬-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము,

ధరలన్నీ హాలీసి.

వివరము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కిచిడీసాంబర్లు	౨౬	౦	౦
సంబర్లు	౨౪	౮	౦
ఢిల్లీబోగాలు	౨౩	౦	౦
రాంసాగర్లు	౨౧	౦	౦
సాన్క్రాం	౧౯ ౪ ౦ కొత్తవి		
	౨౧ ౮ ౦ పాతవి		
ఆర్కాటి	౧౯, ౦ ౦ (కొత్తవి		
	౨౨, ౦ ౦ పాతవి		
కోనాముణి	౧౪నుండి ౧౮॥కొత్తవి		
జొన్నలు	౧౫	౮	౦
దేశావరి	౧౬	౦	౦
గోధుమలు పూర్తి	౧౯	౪	౦
బన్సీ	౧౮	౮	౦
బక్కరీ	౧౬	౮	౦
పోటెరూ	౧౬	౦	౦
ఎర్రగోధుములు	౧౪	౮	౦
జొన్నలు	౯	౦	౦
తెల్లజొన్నలు	౧౦	౮	౧
పచ్చజొన్నలు	౮	౦	౦
ముడికట్టుజొన్నలు	౭	౨౨	౦
సెనగలు	౧౩	౮	౦
కందులు	౮	౮	౦
మినుములు	౧౧	౬	౦
అలసెలు	౧౨	౮	౦
సజ్జలు	౭	౧౨	౦
కుసుమలు	౭	౧౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౫	౮	౦
కంది ,,	౧౪౦		౦
పెసరపప్పు,,	౨౦	౦	౦
లంక ,,	౧౧	౪	౦
మినుప ,,	౧౮	౦	౦
పెసర ,,	౧౮	౮	౦
బెల్లము	౧౭ ౦ ౦ ౮ ౦		
ఉప్పు	౨	౧౩	౦
పుల్లిగడ్డ	౫ ౪ ౦ నుంచి ౫ ౧౨ ౦వరకు		
తెల్లనువ్వు	౧౨ నుంచి ౨౦ వరకు		
దక్కను రమూనము (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు,, ,,	౧౩	౧౨	౦
తిరుచెక్కెర ,, పల్ల	౧౩, ౧౨	౮	౦
దగ్గాచెక్కెర,,(౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ,౧౨సే	౧	౮	౦
అల్లం ,, ,,	౧	౧౨	౦
మణుము ౧౨ సే			
కొబ్బరినూనె	౪	౮	౦
కుసుమనూనె ,,	౩	౫	౦
మువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుశెనగనూనె ,,	౨	౮	౦
ఆముదనూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి మణుము ౪౦ సే			
విదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగానా ,, ,,	౩౯	౦	౦
వనస్పతి డబ్బా ౧కి౧౧	౨	౦	
బంగారు తు ౧కి	౫౨	౪	౦
వెండి ౧౦౦ తు	౩౧	౧౨	౦
తు ౧కి	౦	౧౧	౬
పతిరి ౧కి కల్దారు రూ	౨౭	౮	౦
దూరకం			
హాలికి కల్దార్లు	౧౫	౧౫	౬
కల్దారుకు హాలీలు	౧౫	౧౩	౬
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుశెనగ	౮	౪	౦
బుడ్డలు పల్లా౧కి	౮	౪	౦
పప్పు పల్లా౧కి	౭౨	౨	౦

గమనిక: —

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుదుము. అయినను ఏమైన పొరపాట్లుండిన వానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు.

★

హరిజనులకు హరిజన్ స్థాన్

డాక్టర్ అంబేద్కర్ గారి క్రొత్తమార్గము

గుజరాతు రాష్ట్రపు నిమ్న జాతుల రాజకీయ మహాసభకు అధ్యక్షతవహించి డాక్టర్ అంబేద్కరుగారు మార్చి ౧౬ వ తేదిన ఉపన్యసించుచుమనంకను సవర్ణహిందువులు, నిమ్న జాతులవారలను తంటాలు పెట్టుటమాన లేదనియు, నిమ్న జాతులను ప్రత్యేకములైన వాడల నేర్పరచి అక్కడికి చేర్పించి, వారల పరిపాలనకు ప్రత్యేకమైన కమిషనరు అబోర్డును ఏర్పాటు చేసిననే గాని, అబాధలు అంతము కావని యు చెప్పిరి. ఈ వాడలనుయింక ను సాగుబడిలోనికి రాని భూములును, అటవీప్రదేశములు నుఉండుచోట్ల ఏర్పాటుచేయవలెననిరి. అట్టివాడలకు గాను కేంద్రప్రభుత్వము గాయ ప్రతిరాష్ట్రానికి ౧౦లక్షలు రూపాయీలివ్వవలెననిరి ఈపద్ధతి నిరాజ్యాంగములో చేర్పవలెననిరి, నూతన రాజ్యాంగంలో హరిజనులు తమకువారి నే తమ్ప్రతినిధులనుగా యెన్ను కొనునట్టిఏర్పాటు చేయవలెననిరి మరియు ఆట్టిశాసనసభలకు ఎన్ను కొనబడిన ప్రతినిధులలోనుండి ఇద్దరునిమ్న జాతులవారినైనను మంత్రివర్గములో చేర్పుకొనవలెననిరి అదాయ, పోలీసు, న్యాయశాఖలలో ఉన్నతోద్యోగాలలో పదేండ్లలో ప్రతిగతి ౧౫మందినిమ్న జాతీయులుండునట్లు చేయవలెననిరి,

---

రాజకీయప్రతిష్టంభనను తొలగించుయత్నములు

లాహోరు మార్చి ౧౩

బొంబాయిలో ఏపక్షానికిచెందని రాజకీయ నాయకుల సమావేశంలో ప్రధానచర్చలు జరుగుచునేఉన్నవి. పంజాబుశాసనసభలో ఈమధ్య నే ప్రధాని సర్ సికిందర్ హయత్ ఖానుగారుచేసిన ఉపన్యాసములోని సారాంశములననుసరించి, భారతదేశ రాజకీయప్రతిష్టంభనను తొలగించెడిఉద్దేశ్యంతోనే ఇాకొకపద్ధతిగా ప్రయత్నలుచేయుటకు మరొక సభకూడా జరుగవచ్చునని లాహోరులో రాజకీయపరిజ్ఞానంకలవారు అనుకొనుచున్నారు. ప్రస్తుతం జెయిళ్లలోఉన్నవారినికూడాఆహ్వానించి వివిధరాష్ట్రప్రధానమంత్రులసమావేశ మొకటి ఏర్పాటుచేస్తానని యు దీనికితగుప్రయత్నాలు జరుగబోతున్నవనియు, రాజకీయ స్థితులను గమనించుచున్నవారు అనుచున్నారు.

క్రైస్తవులపై అనుమానము

నాగపూరుచేరువున పోలీసులకుదెబ్బలు

నాగపూరు, మార్చి ౧౭

ఈప్రాంతానికి యుద్ధఖైదీ క్రైస్తవులు వచ్చినారు ఇక్కడకొష్టీలనే సాంఘికజాతిజనులుఉన్నారు. ఈ క్రైస్తవులగూర్చి కొష్టీలకుమరభ్రమ పాయము కలిగినది. వారలుఏదోమాయచేసి బిడ్డలనుఎత్తుకొనిపోయెడివారుఅనిభయపడిరి. అందువల్ల ఈక్రైస్తవులనుపట్టుకొని కొట్టవలెననుకొనిరి. ఒకక్రైస్తవుడు ఒక పాపులోదాగుకొనెను ఇంకొకడు ఒకపోలీసుఠాణాలోదూరెను. అనేకమందికొష్టీలు రెండుచోట్లనూచుట్టుముట్టిరి. చాలగలభా జరిగినది. క్రైస్తవులనురక్షించుటకు కొందరుఇతరజనులు కొందరుపోలీసులు యత్నించిరి. కొట్లాటలో ౪ గురికిదెబ్బలుతగిలినవి. ఇందులో యిద్దరుపోలీసులకుకూడా దెబ్బలుతగిలినవి. పోలీసులస్థితి ప్రమాదకరంగాఉన్నదట.

ఐర్లెండు మంత్రిగారి అమెరికా ప్రయాణం

దక్షిణఐర్లెండు మంత్రియగు ఫ్రాంక్ ఎయిక్ గారు ఆయుధములు ఆహారపదార్థములు తెప్పించుకొను ఏర్పాట్లు గావించుకొనుటకై అమెరికాకు పోవుచున్నారు-

---

అఖిలభారత హరిజన సేవాసంఘసభ

భావికార్యక్రమనిర్ణయం

క్రొత్తఢిల్లీ, మార్చి ౧౫

అఖిలభారత హరిజనసేవాసంఘపు వార్షికసభలో ఆయారాష్ట్రములలో గత సంవత్సరము జరిగిన సంఘకార్యములు, భవిష్యత్కార్యక్రమము చర్చింపబడెను. రాష్ట్రాలనుండి ౩౬మంది ప్రతినిధులును, మరిమందియును సభకుహాజరైరి సంఘంయొక్క భావికార్యక్రమముగూర్చి ఒకతీర్మానం ఆమోదించబడును- దాని వివరాల సంఘకార్యవర్గంవారు మార్చి ౨౪వతేదీని యిక్కడ సమావేశమగునప్పుడు నిర్ణయింతురు.

(౧) శబర్మతిలో హరిజనబాలికలకొక పాఠశాల (౨)పెద్దవారికి రాత్రిపాఠశాలలు (౩)సంఘముజరుపుచున్న ప్రైమరీ పాఠశాలలలో ప్రాథమికవిద్యావిధానము ప్రవేశపెట్టుట (౪) త్రైమాసికసంచిక హరిజనోద్యమవిషయాలగూర్చి ప్రచారంజేయుటకు స్థాపించుట, ఈపనులు పైతీర్మానమందు నుద్దేశింపబడినవి- త్రైమాసికపత్రిక హిందీలోను, ఆంగ్లమునను ప్రచురింపబడును.

సంఘం ఉత్తరప్రత్యుత్తరాలు సాధ్యమైనంతవరకు హిందీలో జరుపుటకు నిశ్చయింపబడెను- శ్రీ జి.బిర్లా గారు తిరిగిమూడేండ్లకు సంఘాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి,

---

ఫ్రాన్సు బ్రిటనుతో యుద్ధంచేయదు

ఫ్రాన్సులో జర్మను లాక్రమించుకొనని భాగపువారు జర్మనీతోచేరి బ్రిటనుతోయుద్ధముచేయరని జర్మనులాక్రమించుకొన్న ఫ్రాన్సుభాగంలో మార్షల్ పెటెయిన్ గారి రాయబారియగు కోమ్డి డిబినాన్ గారు చెప్పిరి-

జర్మనీక్రిందనుండే ఫ్రాన్సుభాగంనుండి జర్మనులాక్రమించని ఫ్రాన్సుభాగమునకు ఆహారపదార్థములు రాకుండచేయబడుచుండుటచే అనాక్రమిత ఫ్రాన్సుప్రజలకు అన్నముకరువైనది- అమెరికానుండి అనాక్రమిత ఫ్రాన్సుప్రజలకై పంపే ఆహారపదార్థాలను జర్మనులపరం కాకుండ ఫ్రెంచిప్రభుత్వం ఆపంచిపెట్టుటకై అమెరికాకు తగినఅధికారమిచ్చుటకు పెటెయిను గారి కభ్యంతరములేదని అమెరికాలో పెటెయిను గారి రాయబారి మార్చి౧౬వతేదిన అమెరికా అధికారులకు తెలిపిరి.

హారిమెన్ గారు

బ్రిటనుకు అమెరికాసంయుక్తరాజ్యము సహాయముచేయుటకు తగిన ఏర్పాట్లు గావించుటకై రూజ్వెల్టుగా బ్రిటనుకుపంపినప్రతినిధి ఆవెరెల్ హారిమెన్ గారు బ్రిటనుకు మార్చి౧౬వతేదిన చేరిరి-దారిలో పోర్చుగల్లులో డొనోవన్ గారితో మీసముచ్చటించిరి- అమెరికా తగినసహాయము చేసితీరునని వీరు బ్రిటనుకు రాగానే చెప్పిరి-

స్పెయినులో రూజ్వెల్టు ప్రతినిధి సభ

రూజ్వెల్టుగారు యూరోపు సంచారార్థము పంపినప్రతినిధియగు కర్నల్ డొనోవన్ గారిని చూచుటకై స్పెయినులో బ్రిటీషు రాయబారిగానున్న సర్ సామ్యూయల్ హోరు గారు మార్చి౧౬వతేదిన పోర్చుగల్ వచ్చిరి- ఇరువురికి చాలాసేపు సంభాషణలు జరిగెను. పోర్చుగల్ ప్రధానియగు సాలాజర్ గారితోగూడ డొనోవన్ గారు మాట్లాడిరి- తరువాత అమెరికాసంయుక్తరాజ్యానికి బయలుదేరిరి-

---

అస్సాంపట్టణాలకు హెచ్చరిక

అస్సాంరాష్ట్రంలో అఖంపూరుజిల్లా డిప్యూటీకమిషనరుఆగు సి.వ.వ. కనింగుగారు మార్చి ౧౭వ తేదిన దూందూమాలో ఒకసభలోఉపన్యసించుచు కొద్దికాలంలో శత్రుశక్తులు అస్సాంలోని దిగ్గాయి. టీమ్సుటీమురాలపై విమానాలదాడులు చేయవచ్చునని కానిదానికి లోకప్రజలు సిద్ధపడవలెనని

జనావాసాలలో ఒక స్థల బదిగ్మానికి పైనావారి సైనికస్థావరాలుమార్చబడినవనుక బహుశాపై జనావాసాలు బాంబులు వేయవలెనని బెదరించుచున్నది-

---

బ్రిటీషు కంపెనీని అమ్ముట

యుద్ధసామగ్రిని కొనుటకై డాలర్లు సంపాదించుకొనుటకు బ్రిటీషు ప్రభుత్వ చర్య

అమెరికా సంయుక్త రాజ్యమునుండి యుద్ధసామగ్రికొనుటకు బ్రిటనుకు అదేశపు నాణ్యములగు డాలర్లవసరము- డాలర్లుసంపాదించుకొనుటకుగాను అదేశములోని బ్రిటీషు కంపెనీని అమెరికనుకమ్ముటకు బ్రిటీషుప్రభుత్వము అమ్మివేయుచున్నది- అమ్ముచున్న ఈ కంపెనీ ప్రధానకంపెనీయగు కోర్టాల్డ్సుకంపెనీయొక్క సబ్సిడియరీకంపెనీ- ఈసబ్సిడియరీకంపెనీ అమెరికాసంయుక్తరాష్ట్రములలో రేయాను ఉత్పత్తిచేయు కంపెనీలన్నింటిలోను చాలా పెద్దది-అమ్మకము మూలంగా మొత్తముగా కోట్లడాలర్లనుండి ౧౨కోట్లడాలర్లవరకు లభించవచ్చును-

---

చందాదారులకు మనవి

చందాదారులు మా కార్యాలయమునకు జాబులు వ్రాయునపుడు, మనిఆర్డర్లు బంపునపుడు, తమ చందానెంబరు వ్రాయుటయందు తగుశ్రద్ధ గైకొనుటలేదు. చందా నెంబరు వ్రాయనిది వెంటనే జవాబీయుటకు వలనుపడదు. కాన చందాదారులెల్ల ముఖ్యముగ గమనింపకోరెదము.

మేనేజరు, గోలకొండపత్రిక.

గ్రంథాలయ శిక్షణ

గ్రంథాలయమునువడపు గ్రంథపాలకుడు చదువుకొన్నవాడును, సేవాతత్పరతగలవాడును, గ్రంథాలయశిక్షణమును బడసినవాడునునైయుండవలెను, నేటిమన గ్రంథాలయములు చక్కగ సాగుటలేదన్నను, గ్రంథాలయోద్యమప్రచారము తగినబలమును చేకూర్చుకొనజాలక పోయినదన్నను ఉద్యమప్రచారకులలోను, గ్రంథాలయనిర్వాహకులలోను సేవాభావము, విద్య కొరవడుటవలన కాదు, మనగ్రంథాలయముల ప్రస్తుతస్థితికి ధనాభావము ప్రబలకారణముగనున్నమాట వాస్తవము కానిచో విడుపుటకు అనుభవముతోపాటు చక్కని శిక్షణముపొందిన యువకులు పట్టుదలతో పనిచేయునొనకనిక్కాలములోనే మనమింతకుపూర్వము కానవినొప్పుఫలితముల నీయుద్యమాభివృద్ధిమూలమునగాంచగలుగుదుము.

గ్రంథాలయోద్యమపోషణకు స్థిరమైనపునాది శాస్త్రసమ్మతమైనచక్కని శిక్షణ. దీనికి అంగము గ్రంథాలయశాస్త్రపాఠములు, గ్రంథాలయ ప్రమాణములు .... పత్రికలు, ఇందుకనుపటికి టెని గ్రంథములు లభ్యమగుచున్నవి, కేవలము విషయములను మాత్రముప్రచారము చేయుటకేర్పడినవే నానాదేశములందలి అనేకములగు గ్రంథాలయ పత్రికలు వీనిలో 'ఆంధ్రగ్రంథాలయము.' ఇదిఆంధ్రదేశగ్రంథాలయసంఘపక్షమున మూడునెలలకొకతూరి ఆంధ్రాంగ్లములలో వెలువరింపబడుచున్న సచిత్ర గ్రంథాలయపత్రిక, ఒకటి,

దూరమునుండిఏగొద్దిమందో గ్రంథాలయశాస్త్రములలోని అనుభవములనుగూర్చి గ్రంథాలయనిర్వహణవిధానములగూర్చి మూడునెలలకొకపర్యాయమీపత్రికద్వారా తెల్పుట కలయువారిందరి సమాచారములనొకటిరెండు ఘంటలలో చదివి గ్రహించుటావలన జరుగవలసినపనిపూర్ణముగ జరుగుటలేదు. గ్రంథాలయములవరుసు ప్రతిఒక్కరునుదీనికిసంబంధించిన ముఖ్యసూత్రము తెలిసికొని వివిధ్యుట దేశ, కాల, పాత్రభేదములననుసరించి మాయుమందుగ్రంథాలయ సేవావిధానముల స్వయముగ వర్తమునుచేసికొనగలుగుదురు. మరియునీమూత్రములఅనుభవజ్ఞులుల సమక్షమునపఠించుట ద్వారా పత్రికలమూలమునతాము తెలిసికొనువిషయములకంటె చక్కగ గ్రహించగలరు. కాక ప్రధాన సిద్ధాంతముల స్వయముగనెతిగియున్న వారు అంధ్రప్రాయముగ నితరులను కరించవలసినపనియునుండదు తమతమసంస్థలపరిస్థితుల కనుకూలించువిధమున తాము శిక్షణవిషయములనములుజరిపి తద్వారాలాభముపొందుటయేగాక ఇతరులకుకూడ వీరుమార్గదర్శకులుకాగలరు. ఈవిధమున విషయపరిచినవారు పలువురుగ్రంథాలయక్షేత్రమున పనిచేయుచు వచ్చినవీరందరిచేర్పరు అనుభవములమూలమున ఇందునుగూర్చినమనవి జ్ఞానముసహితముస్సద్ధిపొంది గ్రంథాలయోద్యమాభివృద్ధికి చాలగనుపకరించును.

ఈవిషయమును గుర్తించియే ఆంధ్రదేశగ్రంథాలయ సంఘమువారింతకుపూర్వము రెండుపర్యాయములు తమఆధ్వర్యమున వేసవిదినములలో గ్రంథాలయసేవకుల ఉపయోగములనిమిత్తము శిక్షణాలయములనెలకొల్పి పనిచేసియున్నారు. ౧౯౩౦ సంవత్సరములో నడచినతరగతులకు ౨౦ మందిన్ని ౧౯౩౭ సంవత్సరములో నడచినతరగతులకు ౩౦ మందిన్ని విద్యార్థులువచ్చియుండిరి. ఈతరగతులు రెండుపర్యాయములను చక్కనిఫలితములనిచ్చియున్నట్లు నిదర్శనములు గలవు. కానిఏటేట వీటినినిర్వహించుట సాధ్యముకాలేదు పలపురతోడ్పాటులో జరుగదగిన యీపనికికావలసిన సహాయములభించకపోవుట,

రైల్వేబస్సుకండక్టరు ప్రభుత్వోద్యోగియా?

మేజిస్ట్రేటుగారివద్ద అభియోగంలో పరిశీలన

హైదరాబాదు (దక్కన్)మార్చి, ౧౫

హైదరాబాదునగరపోలీసు ప్రధానన్యాయాధికారిసమక్షంలో సేట్ పూరణ్‌దాస్ సుల్తానుబజారు వాస్తవ్యునిపై ఒకఅభియోగము నేడు విచారణకువచ్చినపుడు రైల్వేబస్సుకండక్టరు అసఫియాశిక్షాస్మృతిలోని ౨౧వ దఫాలో చెప్పబడినట్టిప్రభుత్వోద్యోగియగునా ఆనేఅంశమును విచారించవలసివచ్చెను.

అభియోగముచేసినవారివాదనవిమనగా, నిందితుడగు సేట్ పూరణ్‌దాసు రాణీగంజునుండి కోఠీకి రైల్వేబస్సులో ప్రయాణము చేయుచుండగా, కండక్టరు అతనిని ప్రయాణపుఛార్జి చెల్లించుటకై కోరెనట. నిందితుడు ఒకరెండణాల రూకనిచ్చెనట. అది కొద్దిగా చెల్లనిదిగానుండినందువల్ల కండక్టరు ఆరూకను తీసికొనలేదట. నిందితుడు సుల్తానుబజారులోదిగబోగా కండక్టరు అడ్డగించెనట. అంతట కలహమేర్పడెను. అందులో కండక్టరునిందితుడుకొట్టుకొనెనట. దానిపైప్రభుత్వోద్యోగి తనవిధినిర్వర్తించకుండ ఆటంకపడినాడను అభియోగము సేట్ పూరణ్‌దాసుపై చేయబడినది—అని అభియోగముచేసినవారు చెప్పిరి.

నిందితునివకీలగు గోపాలరావు ఎక్బోటుగారు వాదించుచు రైల్వేబస్సుకండక్టరు అసఫియాశిక్షాస్మృతిలోని ౨౧వ దఫాలో చెప్పబడినట్టి ప్రభుత్వోద్యోగికాడనియు, కాబట్టి నిందితుడు ప్రభుత్వోద్యోగి తనవిధినిర్వర్తించకుండ ఆటంకపడినను ఆక్షేపణచేయవీలులేదనియు వాదించిరి. మరియు బస్సుకండక్టరు తనవిధినిఅతిక్రమించెననియు, ఆక్షేపించినట్టిరూకను న్యాయస్థానంలో దాఖలుచేయుండలేదనియు వాదించిరి.

ఇరుపక్షాలవాదాలనువిని, న్యాయాధికారి నిందితుని వదలివేసెను.

—హైదరాబాదు బులెటిన్.

ఈచదువులవల్లనెంటనే కలుగుఫలితములేకపోవుటయే దీనికికారణములు.

అయినను గ్రంథాలయశిక్షణావసరమును బాగుగ్రహించినకొందరు సోదరగ్రంథాలయసేవకులిటీవలనెక్కువగ ప్రోత్సహించుటచే ఈపనినితిరిగిప్రారంభించుటకు ఆం. దే. గ్రం. సంఘపాలకవర్గమువారు నిశ్చయించుకొనిరి కొందరువిద్యాంసులప్పుడే మాప్రయత్నము నాశీర్వదించి మాకు తోడ్పడుదుమనిమాటయిచ్చిరి. గ్రంథాలయశాస్త్రమందారితేరి మద్రాసు, ఆంధ్రవిశ్వవిద్యాలయములమన్ననలబడసినవిన గ్రంథాలయ వికారదులాశరిర్వరుకూడ మావిద్యాలయమునబోధకులుగనుండుటకంగీకరించిరి. చాలకాలముగయీయుద్యమమును నడుపుచున్న నాయకుల ఆదడమాకుండనేయున్నది.

గ్రంథాలయ విషయములతోపాటు, గ్రంథపాలకులు తమచదువరులకన్నివిధముల తోడ్పడగలుగుటకై నానావిధవిజ్ఞానవిషయములను, ప్రయోజనవిద్య, ఆత్మరాస్యతాప్రచారవిధానముల ను అనుభవపూర్వకముగ నేర్పించుట కేర్పాటుల గావించుచున్నాము.

కానమాయీకార్యముఫలించి దీనిమూలమున ఆంధ్రగ్రంథాలయోద్యమము మాదర్శవంతమునగనడచుటకై ఆంధ్రదేశమందుపుగల తెలుగుగ్రంథాలయములలో పనిచేయుచున్నవారు, తెర్యుగ్రంథాలయసంఘనిర్వాహకులు, గ్రంథాలయసేవకులు ౧౯౪౧ సం॥ మే మాసములో నేను నడుపబోవు శిక్షణాలయమున విరివిగాచేరగోరెదను. ఈ శిక్షణ గ్రంథాలయపాఠశాలను గూర్చిన అన్నిసమాచారములు సంఘకార్యాలయమునకు (పటమటలంక, బెజవాడ) వ్రాసినబడయగలరు.

శ్రీ నిజాం రాష్ట్ర సనాతన విశ్వబ్రాహ్మణ మహాసభ

బ్రహ్మశ్రీ కలవచర్ల పాపయ్యగారి అధ్యక్షతను ౧౫౪౯ మార్చి లాలాగూడలో జరిగిన మైసభలో నేటొబ్లాంటిని దాదాపు ౫౦౦ సభ్యులచే లాలాగూడియంతయు క్రిక్కిరిసిపోయినది. ఆహ్వానములు నిజాంరాష్ట్రమంతటికే గాక వివిధ రాష్ట్రములకంపబడియు, ఉత్కళ, కళింగాంధ్ర తమిళ, కర్ణాటక, మహారాష్ట్రాది దేశముల నుండి కొందరు ప్రతినిధులు మాత్రమే వచ్చుట. ఈ మహాసభనామమును సార్థకము చేయుచున్నది. సికింద్రాబాదు హైదరాబాదు, కొందరు విశ్వబ్రాహ్మణులచే జరుపబడినసభ "నిజాంరాష్ట్ర మహాసభ" కాజాలదు. ఏథన శ్రీ పున్నయ్యాచారిగారు మహాసభయందు ప్రవేశము లేదు" అని ఒక బోర్డుచేయుబడియుండెను.

[illegible]

శ్రీ పున్నయ్యాచారిగారి సభలో ... బహిష్కరించిరనియు ... తీర్మానములలో ... ఆత్మీయమహాసభయందు తమకిష్టమున్న విషయముపై మాట్లాడవచ్చునని చెప్పెను. అప్పుడు నేను లేచి ఐకమత్యముపై ... దేశకాలములననుసరించి ... మార్పులు ... ప్రస్తుత భారత ... [illegible]

[illegible]

ఇట్లు
సంఘసేవ ...
చాదుకొండ బ్రహ్మయ్య ఆచారి

గంభీరావుపేట

శివరాత్రిమహోత్సవము

అస్ఫందియార్ ౧౧

(ఒక విలేఖరి)

ఈ గ్రామము సిరిసిల్లా తాలూకాలో చేరియున్నది. ఇక్కడి అక్షయదేవాలయములో శివరాత్రికముంపుగ ఆంధ్రభేరీ సమాజములోని బాలభటవర్గమువారు దేవాలయమును గరిబజారును చిత్రవిచిత్రముగా అలంకరించిరి. ... [illegible]

ఈ గ్రామ ముస్లిముల ఔదార్యము

[illegible]

శ్రీ పద్మశాలి యువజన సంఘము

సదాశివపేట మార్చి౧౭:

పద్మశాలీయులందరికి తెలియజేయునదేమనగా ... [illegible]

ఇట్లు సంఘకార్యదర్శి
పావిల్ విశ్వనాథం

ఓ. మం. ద్వి. ఆం. మహాసభ

ఆగుట

ప్రజల విచారము

కామునిపండుగ లేదు

మానుకోట తాలూకా ఈమలపూసపల్లి గ్రామములో జరుగనుండిన ఓరుగల్లు జిల్లా ద్వితీయాంధ్ర మహాసభ నిలిపివేయబడుటచే వేలకొలది ... [illegible] ... కామునిపండుగ పూర్వాచార సాంప్రదాయమని ... [illegible]

ఓరుగల్లు జిల్లా ద్వితీయాంధ్ర మహాసభకై ... [illegible]

నైజాం శ్రీ పున్నావాహము

[illegible]

ఇట్లు
ఎం.-మలహరరావు
కరీంనగరము

అధికారుల ...

[illegible]

హోలీపండుగ గోల

బీబీపేట, ౧౬-౬-౫౦ ఫ

(ఒక విలేఖరి)

కామారెడ్డి తాలూకాలో చేరియున్న బీబీపేటలో సుమారు రాత్రి ౧౧-౧౨ గంటలకు సుమారు ఒకనందవుపైగా మనుష్యులు ఇరువురకు కరీలను వెంటపెట్టుకొని హోలీఆడుటకై బయలుదేరిరి. వారికి కాన్పించిన పనుగడులు, వాసములు తపికలు, పిడకలు, ఇండ్లగోడలపైని ... లాగుకొనిపోవుచు ... ఎవ్వరేనిఇట్లు చేయకుడదయ్యా బీదవారమని బ్రతిమాలినచో పైనువారు ... దుమ్ము, పేడ బురద మొదలగువాటిచే వారిని గొట్టుచు ... [illegible]

శ్రీ మాక పురుషోత్తమాచార్యులు.

శ్రీ శారద గ్రంథాలయ వారంభోత్సవము

కంచిరేవుపల్లి, అర్దిబెహస్తు ౧౧

[illegible]

ని. స. వ. నైజాం స్టేట్ రయిల్వే

నోటీసు.

వికారాబాదు, వాడి, సికింద్రాబాదుల మధ్యయున్న డీసెల్ కారుసర్వీస్.

1941 ఏప్రియల్ 1 వ తేదీ మంగళవారమునుండి 65 నెంబరుగల రైలుకారు మామూలుగా వికారాబాదు నుండి 9-12కు బయలుదేరివాడికి 11 27 గంటలకుచేరుచున్నది. నెం. 66 రైలుకారు వాడినుండి 15-12 గంటలకువదిలి హైదరాబాదు ... 19 8గంటలకు సికింద్రాబాదు 19-36గంటలకు చేరునది. ... నెం. 17-25 ... వికారాబాదుకువచ్చిఆగిపోవుచున్న నెం. 10 రైలుకారు సికింద్రాబాదువరకుకూడ ... క్రింది టైము ప్రకారం ...

మొహబూబ్ నగర్ ...	పోక 15-48
వికారాబాదు	,, 17-38
హైదరాబాదు ...	రాక 19- 8
సికింద్రాబాదు	,, 19-36

సికింద్రాబాదు, ... 15 మార్చి 1941

మేనేజర్
...
...

భారతరాజకీయక్లేశనివారణ మార్గము

సప్రూ ప్రభృతులఆలోచన

బొంబాయి మార్చి ౧౮

నేటిఉదయం ౧౧ గంటలకు తాజ్ మహాల్ హోటలులో ఏపార్టీకిచెందని నాయకులమహాసభ సర్ తేజాబహదూర్ సప్రూ గారి అధ్యక్షతక్రింద సమావేశమయినది.

సర్ తేజాబహదూర్ సప్రూగారు ప్రారంభోపన్యాసముచేయుచు ప్రస్తుతభారతరాజ్యాంగప్రతిష్టంభనను అంతమొందించేఉద్దేశ్యంతో భారతప్రభుత్వమేపూనుకువచ్చి కాంగ్రెసు,ముస్లింలీగు నాయకులకు సామరస్యంకుదుర్చుటకు ప్రయత్నించవలెనని విన్నవించిరి, ఈప్రయత్నంఫలించనిచో దేశంలో ఏపార్టీకిచెందకుండఉన్న జనబాహుళ్యమికగల భిన్నాభిప్రాయాలనుకూడ దీయుటకు ప్రభుత్వము ప్రయత్నించవలెనని సప్రూగారు విన్నవించిరి.

ఈమధ్యకాంగ్రెసుసత్యాగ్రహోద్యమం,ప్రారంభించినందున పరిస్థితులుమరీ విషమించినవని సప్రూగారుఅనిరి. తమకు సత్యాగ్రహవిధానమునందు ఎంతమాత్రమూ నమ్మకంలేదన్న విషయాన్ని ఎవ్వరికిని తెలియనివ్వకుండా దాచిఉంచలేవని సప్రూగారుఅనిరి. గాంధీమహాత్మునికికూడా సప్రూగారు తమన్యభాభిప్రాయాన్ని మరుగుపరచి ఉంచలేదనిరి.

యుద్ధంక్రమక్రమంగా భారతదేశతీరాలనుసమీపించుచున్నదని యిప్పుడిప్పుడే సభ్యులుగ్రహించుకోవగలుగుతున్నారు. మనఆశలు ఉద్దేశ్యములూ మనభవిష్యత్తుఅంతయు యింగ్లాండువిజయముమీద ఆధారపడిఉంటుందనిసప్రూగారు చెప్పిరి,

భారతదేశం యుద్ధసన్నాహాలకు సహాయపడుచునేఉన్నది. దేశంలో వివిధభాగాలనుండి యుద్ధసన్నాహాలనిమిత్తం ధారాళముగావిరాళాలుచేరుచున్నవి. ఇకసైన్యాలనుఏర్పరచేవిషయములో చిక్కులుఏవీకలుగుటయేలేదు, అయినను భారతదేశంలోని విద్యావంతులైనప్రజలు హృదయపూర్వకసహాకారముపొందుటవలన యింతకన్న ఎక్కువలాభముఉండునని యిప్పటికీఅభిప్రాయపడేవారు అనేకమందిఉన్నారు. కనుకయుద్ధసన్నాహాలుజయప్రదంగా సాగుటకుసహాయపడవలెననుఉద్దేశ్యంతోనే యీసమావేశం నేడు కూడినది.

గాంధీ- జిన్నాగారల సమావేశం

ఇటువంటి క్లిష్టసమయంలో అయినా మనం విభేదాలను పోగొట్టుకొనలేకపోయినందుకు మన అసమర్థతను యీదేశంలోవారికినీ, బయటివారికినీ మనముపరిహాసపాత్రులమైనాము. అందువల్లనే కాంగ్రెసుముస్లింలీగు వాటిప్రసిద్ధనాయకులు మ సమావేశమై పరిస్థితులను గురించి సమాలోచనలు జరుపుకుని ముఖ్యమైన వివాదాలను తొలగించుకొనుటకు ఒప్పందలకుదిరే సాధనము ఆలోచించుకొనవలెనని నేనుహృదయపూర్వకముగా కోరుచున్నాను ఈరెండుసంస్థలలో ఏదిఅయినాసరే,లేక అనిరెండుఅయినా సరే మాలో ఉభయపక్షాలకూ మిత్రులైన ఎవరి సహాయాన్నిఅపేక్షించినను మాలో ఎవ్వరును అందుకు వెనుదీయరు

కాని ఒకవేళ యీరెండుసంస్థలూ వివాదాలనుఅంతరించుకోడానికి యిష్టపడకపోతే అప్పుడు మరొకమార్గాన్ని సభవారే కనిపెట్టవలసిఉంటుంది. ఈరెండుసంస్థలూ విభేదాలను పరిష్కరించుకొనవప్పుడు ఆవిరెండును సమాధానము కుదుర్చుకొనువంతవరకు మిగతాదేశమంతయు అభివృద్ధులేకుండాఉ వవలసినదనియు, ఆఉభయపక్ష నాయకులకును వివాదపరిష్కారానికి ఎప్పుడుమనస్సుపుడునో అంతవరకూ తక్కినదేశమంతయు కనిపెట్టుకొనిఉండవలసినదనియు బ్రిటిషుప్రభుత్వంఅనలేదు.

దురదృష్టవశాత్తుఏర్పడిన యీవిభేధాలు ఉన్నట్లు వాటినిగురించి బ్రిటిషుప్రభుత్వం పదేపదే ఉదహరించినంతమాత్రంతో సరిపోదు. ఈ రెండు సర్వస్థలకును సమాధానముకుదుర్చుటకు ఇదివరలో ఎంతతో ప్రయత్నించినట్లును ఇకముందుకూడా శక్తివంచనలేకుండా యత్నించ సిద్ధపడినట్లును బ్రిటిషుప్రభుత్వముచెప్పవలెను యీవిషయంలో బ్రిటిషుప్రభుత్వం ఏప్రయత్నమూ చేసిఉండలేదు వ్యక్తులను ఒకొక్కరినిగాని కొన్నివర్గాలవారినిగాని వైస్రాయి సంప్రదించుటకు ఆహ్వానించడంతో సరిపోదు

అయితే భారతప్రభుత్వంధైర్యం తెచ్చుకునిఈ ఉభయపక్ష నాయకులను దగ్గరతీసుకవచ్చి ఒక సమావేశాన్ని ఎందుకుచేయ్యరవకూడదు? ఈ పనిని వీరు ఎంతోకాలం క్రిందటనే చేసిఉండ వలసింది.

కాంగ్రెసు ముస్లింలీగుపక్షాలకు సమాధానముకుదుర్చుటకును ఆవిరివిరిప్రాధ్యతనుస్వీకరించుటకును ప్రయత్నముచేయవలెను. ఈ ప్రయత్నము విఫలమైనచో దేశక్షేమంకోరును సేవచేయుసిద్ధపడిన యితరులను ఆహ్వానాలనోకిరవ్వించుటకు ఎందుకుయత్నము జరుగకూడదు? మొతారిటిపక్షాలుసమాధానపడి తిరిగిబాధ్యతను స్వీకరించడానికి సిద్ధపడినప్పుడు యీస్థానాలలో తాత్కాలికంగా ప్రవేశించిన ఇతరనాయకులు రాజీనామాలు చేయుటకుసమ్మతిస్తూనేఉన్నారు కనుక యిటువంటిఅభిప్రాయంతోనే సభ్యులు తీర్మానాన్ని గురించి ఆలోచించవలసినదని సర్ తేజాబహదురుసప్రూగారుకోరినారు.

సర్. ఎన్. ఎస్. సర్కార్ తీర్మాన ప్రతిపాదన

తరువాత సర ఎన్. ఎన్. సర్కార్ మహాసభలో ఒకతీర్మానాన్ని ప్రవేశపెట్టినారు.

రాజ్యాంగాభివృద్ధిజరుగుటకుపూర్వము అంతరంగికవివాదాలు పరిష్కారం కావలెనన్న షరతును ఎన్. ఎన్.సర్కారుగారు తీవ్రంగాఖండించిరి "వివిధపక్షాలఒప్పందలప్రకారంజరిగిన ముఖ్యమైనఏర్పాటూ,తక్కిన్ని ౧౯౩౫ సం-ప్రు భారతరాజ్యాంగశాసనములోఉన్నదా సంయుక్త నియోజకవర్గాలు, ఫెడరేషను మొదలైనసమస్యలనుగురించిఏమంటారు వీటినిగురించి వివిధపక్షాలు తీవ్రమైనఅభిప్రాయభేదాలు తలిగిఉన్నప్పటికీ భారతరాజ్యాంగశాసనం ఏర్పడలేదా? ముఖ్యసమస్యలనుగురించి వివిధపక్షాలఒప్పందల కుదరవలెవనే బ్రిటిషుప్రభుత్వం పట్టుదలగలిగిఉంటే భారతరాజ్యాంగశాసనమే ఏర్పడిఉండేదికాదు. అనిసర్కారుగారనిరి.

తీర్మానాన్ని సర్ జగదీశ్ప్రసాద్గారు బలపరచిరి. ఏదైనాప్రమాదం ఉన్నప్పటికీఎగ్జిక్యూటివ్ కౌన్సిలులోఅందరినీ భారతీయులనే నియమించుట చెయ్యదగినఎని. అనివారుచెప్పిరి.

యథార్థాలను గుర్తించుటలేదు

తీర్మానంపైన అభిప్రాయంతెలుపుచు సర్ చిమన్లాల్ సెటల్వాడ్గారు ఇట్లుఅనిరి "ప్రస్తుతప్రతిష్టంభనను తొలగించుటకు రెండుమార్గాలున్నవి. ప్రతిష్టంభనరావడానికి కారకులైనప్రభుత్వము ముస్లింలీగ్ కాంగ్రెసుపీ దూమహాసభల మధ్య సంప్రతింపులుజరుపుటకు ఈసమావేశకర్తలు పూనుకొనవలెను. ఇకరెండవదియిది. శక్తిమంతమైన ఒక కేంద్రపక్షాన్ని నెలకొల్పి దానికి ప్రజలబలము పొందవలెను శాసనసభలనుంచితగినంతవందని ఈకేంద్రపక్షానికి సభ్యులను ప్రజలు ఎన్నుకొనవలెను. ఈవిధంగాప్రభుత్వము సాగించగలగవలెను. ఈపైరెండుపద్ధతులలో ఏదోవొకటిజరగవలెనుగాని, వైసాయిఎగ్జిక్యూటివ్కౌన్సిలు సభ్యులందరినీ భారతీయులనేనియమించి శాసనసభలనుంచితగినంతబలము పొందకుండుటలాభములేనిపని."

సర్ కోటాజీజహాంగీర్ గారు యిట్లుఅనిరి- "ఈనాడులభించుచున్న యుద్ధ ప్రయత్నాలకంటెఎక్కువయివ్వగలమని మన మెట్లుహామీయిచ్చెదము? కాంగ్రెసుముస్లింలీగులతోకలిసిన సంయుక్తమంత్రిలేనిదే యుద్ధప్రయత్నాలకు ప్రజలతోడ్పాటులభించదు అందుచేతయీసభవారు ప్రభుత్వంతోకాకుండా కాంగ్రెసుముస్లింలీగులతో సంప్రతించవలెను." ఈసభలోకాంగ్రెసు ముస్లింలీగులప్రతినిధులు లేకపోవడంగురించి కుమార్ సర్ మహారాజసింగుగారు విచారము తెలిపిరి

కాంగ్రెస్ సహాకారం చెయ్యవచ్చు

తీర్మానంలోనికోరికలప్రకారం బ్రిటిష్ప్రభుత్వం అంగీకరించిప్రవర్తిస్తే రాష్ట్రీయస్వపరిపాలనవిషయంలో అంగీకరించినట్లుగా కాంగ్రెసు పూర్తిగా అంగీకరించుటకు సాధ్యముకావచ్చునని డాక్టరు పరాంజపే ప్రకటించిరి "ఈసమావేశఫలితముగా పెద్దసంగతులేవిగాని జరుగునని అనుకోనను ఏమయినను మనశక్తి మేరకు చెప్పేనట్లు నాకుసంతోషముగానున్నది" అని మీర్జా ఇస్మాయిల్ [illegible] అనిరి,

పండిత [illegible] గారు [illegible] కాంగ్రెసుముస్లింలీగుల [illegible] భేదాలకు కట్టుబడియున్నవి. అందుచేత ఈసమావేశంలో ఈరెండింటినీ సమీపమునకుతీసుకొనివచ్చుటకుప్రయత్నించినచో నెగ్గుతుందనినాకు నమ్మకంలేదు, వారుఆడినమాటలను ఉపసంహరించుకోవలసినదని కాంగ్రెసు లీగులనుకోరుట తెలివైనపనికాదు. ఈసమావేశ్యప్రయత్నము నిష్ఫలమైనచోమనము ప్రజారంగంనుంచిపూర్తిగా విరమించుకోవలసినవచ్చును కానిఇంతమాత్రంనేత ప్రయత్నంమానుకోకూడదు. ఎందుకంటేమనం నిష్ఫలతచెందినను దేశానికిఇంకా ఎక్కువసేవచేయగలుగుదుము."

హిందూమహాసభాధ్యక్షుడు వి. డి సావర్కారుగారు సభలోఉపన్యసిస్తూ భారతదేశానికి పూర్ణస్వాతంత్ర్యంకలగడమే ఆశయంగాపెట్టుకొని హిందూమహాసభపనిచేస్తున్నదనియు దేశస్వాతంత్ర్యంకోసం ఏపక్షం పనిచేస్తున్నను దానితో కలియుటకు హిందూ మహాసభ సిద్ధముననియు తెలిపిరి. కరమావధి చేరునవేలోపున హిందూమహాసభసిద్ధపడునియు తెలిపిరి పరమావధిచేరుకునేలోపున హిందూమహాసభవారు ఇతర పక్షాలనుండి విడిపోవుట సంభవించవచ్చును. కాని యీలోపున పురోగమనమార్గంలో సాధ్యమైనంతవరకూ అందరూ కలిసిఉండవమే మంచిదని సావర్కార్ గారు అనిరి.

బ్రిటిషుప్రభుత్వం సర్వాధికారాలనూ వారికే ఉంచుకోడానికి నిశ్చయించుకొన్నారుగనక ఈ సభవారిసూచనలను బ్రిటిషుప్రభుత్వం ఆమోదించదనే సావర్కార్ గారు అభిప్రాయపడిరి.

సప్రూగారు ఆంత్యోపన్యాసమిచ్చుచు ఇట్లు చెప్పిరి.

ప్రస్తుతం ఇండియాదేశమునందలి పరిస్థితి యెట్టిదో, ప్రజలభావాలెట్లున్నవో తెలుసుకోవాలనేకోరిక అమెరికివుండే ఆయనఇండియాకురావాలి. సముద్రాలకు అవ్వలనిలబడి ఉపన్యాసాలు కొడితేలాభంలేదు. స్వయంగావచ్చి సంగతులనుచూచితెలుసుకోవాలి. కావలిస్తే, తనవెనుకయిరుగురు పార్లమెంటుసభ్యులనుకూడా తెచ్చుకోనీ. ఆపార్లమెంటువారు వివిధపార్టీలకుచెందినవారై యుండవచ్చును.'

విమ్మట తీర్మానంవోటుకుపెట్టబడి ఆమోదించబడినది,

పర్లాకిమిడిరాజా కృతజ్ఞతావందనములు తెలిపినపిదప సభముగిసెను.

సభవారామోదించిన తీర్మానములో ఈక్రింది విముఖ్యములైన అంశములు:—

ఈయుద్ధసమయంలో బ్రిటిషుప్రభుత్వముకు వారికి కష్టంకలిగించవలెననేతలపు ఈ సభవారికిలేదు, కాని భారతదేశంలో వేర్వేరుపక్షాలు ఒక అభిప్రాయానికిరాలేదనే సాకుతో స్వపరిపాలనం స్థాపించకుండాఉండరాదు. ఇపుడు దేశంలో ఏర్పడి స్థితినితొలగించుటకై స్వపరిపాలన ఏర్పడేవరకు వైస్రాయి కార్యవర్గమును సంస్కరించుట అవసరము. ఇపుడు ఇందులో ముగ్గురు స్వదేశసభ్యులున్నారు. యుద్ధసమయంలో ఇది చాలదు ఇకమీద సభ్యులందరును ప్రభుత్వోద్యోగులుకాని భారతీయులు గానే ఉండవలెను. ఆర్థికశాఖ, సైనికశాఖలనుతప్ప తక్కినఅన్నిటిని ఈసభ్యులతోచేరిన కార్యవర్గానికేఅప్పగించవలెను. యుద్ధంముగిసేవరకు ఈకార్యవర్గము బ్రిటిషు సామ్రాజ్యమునకు [illegible] చెప్పియుండవచ్చును. ముఖ్యమైన అన్ని అంశాలలోను పద్ధతులనుచర్చించి నిర్ణయించుట ఈసభవారికధికారం ఉండవలెను బ్రిటిషుసామ్రాజ్యంలో దేశములకును, ఇతరదేశములకును సంబంధించినవిషయములను చర్చించుటమగురించి స్వపరిపాలనగల అన్నిఅధినివేశాలలోను ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గములకుండు అధికారములన్నియు భారతప్రభుత్వకార్యవర్గానికికూడ ఉండవలెను- బ్రిటిషు ప్రభుత్వమువారు యుద్ధం ముగిసినతర్వాత ఒక సంవత్సరంలోగా భారతదేశానికి డొమినియన్ స్టేటసు నేర్పరచవలెను. ఈతీర్మానప్రతులకును ఇండియామంత్రికిని. వైస్రాయికినిపంపుటకును. ఈసభవారి సంకల్పము సాగుటకు అవసరమైనపనులను జరుపుటకును సర్ తేజాబహాదర్ సప్రూగారికి అధికార మీయనైనది.

పిల్లల లివరు, ప్లీహముల జబ్బులు

మలబద్ధకముచేత ఎక్కువగావిరోచనములగుటవలన, వాంతులు మలము బురదగంగుగాను, గట్టిగాను లేక తెల్లగాను, కొన్నిసమయములందు చెడ్డవాసనగాను, జీర్ణశక్తి లేకపోవుట, కడుపుకొంచెముపెద్దగగుట మొదలగనవి పసిపిల్లలకు లివరు, ప్లీహము జబ్బులువచ్చినటుల తెలుపుచిహ్నములతో అందువలన పిల్లలు చిరాకుగా, నిరుత్సాహముగా నుందురు మొంగము నేలకుపైచి పొట్టనుచ్చు ని ప్రదేశమునకు తాకించి యుంచవలయునని ఆశించుచుందురు. పిల్లలమూత్రమును ఎ పనిచ్చినచో ఆప్రదేశమున తెల్లటిమచ్చలుకనబడును. పిల్లలు చిక్కిపోవుట కారంభించును

ఈవ్యాధి ముదిరినతర్వాత లివరుగట్టిగానగుట, లివరుఉన్నప్రదేశమందు నొప్పి, కామిలారోగము [illegible] కన్నులు చర్మము, మూత్రము పచ్చగాయున్న, పొట్టలోనీరుచేరుకొనుట పొట్టపెద్దదగుట, కడుపునందలినరములు ఉబ్బుకుయున్నా, కాళ్లువాచుట మొంగము చేతులు చూపుటయు మొదలగులక్షణములు కనబడును

హిందూదేశమునందలి వైద్యులు "జమ్నాప్ లివర్ క్యూర్" మాత్రమే చిన్నపిల్లలయొక్క లివరు ప్లీహజబ్బులను సంపూర్ణముగా నయముచేయునని ఒప్పుకొన్నారు జమ్నాలివర్ క్యూరును క్రమముగా ఉపయోగించుటవలన వైద్య సహాయము సరిగా పొందని వేలమందిపిల్లలు మృత్యువునుండి సంరక్షింపబడినారు.

సలహాపొందుటకు

8, శాస్త్రి స్ట్రీట్, మైలాపూరు,
ఉ. 8 మొదలు 11 గం. వరకు సా 3-5 గంటలవరకు (ప్రతిరోజు)
173, మిట్ సీస్ వారు, వు దాసు
నాయి [illegible] 5 మొదలు 6 గంటల వ
(ఆదివారములలో)
99 పెద్దబజారు, ట్రిప్లికేన్,
6-15 7 వరకు (ఆదివారము తప్ప) [illegible]
వివరములకు వ్రాసికొనగలరు
జమ్నా వెంకటరమణయ్య అండ్ సన్సు,
8, సాలాయి బజారు
మైలాపూరు మద్రాసు.

డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి వారి దివ్యసుధలు

ఆనందసుధ	8 ఔ	రు	2-8-0
సుధాకస్తూరివటి	50 మా.	రు	0-8-0
బాలసుధ	50 మా.	రు	1-0-0
సుధానిధి	60 మా.	రు	4-0-0
సర్వామృతము	60 మా.	రు	4-0-0
స్త్రీసుధ	60 మా.	రు	3-0-0
సర్వసుధ	60 మా.	రు	10 0-0
రత్నసుధ	60 మా.	రు	4-0-0
ప్రమేహసుధ	60 మా.	రు	4-0-0
ఆరోగ్యసుధ	60 మా.	రు	4-0-0
ప్రదరామృతము	60 మా.	రు	4-0-0
దివ్యామృతము	60 మా.	రు	4-0-0
గివ్యసుధ	60 మా.	రు	4-0-0
అజీర్ణసుధ	100 మా.	రు	6-0-0
జ్వరసుధ	100 మా.	రు	5-0 0
విషమజ్వరసుధ	60 మా.	రు	5-0-0
సిద్ధమకరధ్వజమాత్రలు	40మా	రు	10-0-0
మకరధ్వజమాత్రలు	60 మా.	రు	10-0 0
పూర్ణచంద్రోదయమాత్రలు	40	రు.	6-0-0
వసంతకుసుమాకరమాత్రలు	60	రు	10-0-0
మహానారాయణతైలము	4ఔ.	రు	1 8-0
మహాచందనాదితైలము	4 ఔ.	రు	1-8-0
భృంగామలకతైలము	4ఔ.	రు	0-12-0
మాదీఫలరసాయనము	4ఔ.	రు	0-12-0

శ్రీ॥ శే॥ పి.ఆర్. ఆనందరావు మొదలియార్ గారు

నిద్రలో నిర్యాణము—
బాలిక అనాథయైనది.

నిత్యదరు నైజాంప్రాంతీయుడునగు, శ్రీయుత పి.ఆర్. ఆనందరావు మొదలియార్ గారు ౭౧౯-౩-౪౧రాత్రి నిద్రలోఆకస్మాత్తుగా అస్తమించిరి, డాక్టరుపరీక్షతరువాత శవము మా మిత్రులచేత దహనం. వీరిమిత్రులును, శ్రీరామకృష్ణ వుచితవాచనాలయమువారునుగలసి దహనసంస్కారక్రియలు జరిపినందులకెంతయు ప్రశంసనీయులు. "బొంబాయిగవర్న మెంటు మెడికల్ ప్యాక్టరీ" యందువీరికివుద్యోగము, వీరికి కొంతఫండుకూడా రావలసియున్నది. వీరికిరెండుసంవత్సరముల బాలికకలదు, బాలింతస్త్రీ మరణించుటవారికి దుఃఖమును కలుగజేయుచున్నది వీరికి అన్నగారుకలరనియు మహబూబునగరం జిల్లాలో చేరిన,ఒకగ్రామబడిలోని హెడ్ మాష్టరనియు చెప్పుచుండెడువారు. గ్రామముపేరు, వారిపేరును తెలియదు. కావునపత్రికాముఖాలముల తెలుపనైనది. శ్రీవారిఅన్నగారెవరో తెలియజేసినచో పిల్లనుతనస్వాధీనముచేసుకొని పి.ఆర్. ఆనందరావు మొదలియారుగారికి రావలసినఫండు: మున్సిపాల్టిస్వాధీనములోనున్న సామానుబాలికపేర చేయించి, తమ్ముని బిడ్డయగు అనాథబాలికనురక్షించగలరని ప్రార్థించుచున్నాను- ప్రస్తుతము బాలిక వసతిగృహమునకలదు, యింటివిలాసమున కువిచ్చేయుచో సమస్తమువిశదపరచగలను,

ఇట్లు

పెద్దిఅంజయ్య,గుప్త C/o బి. యల్. కొలిషర్ ౩వలైను, కామాటపుర యింటినెం. ౭-౭ బొంబాయి.

కావలెను

మెట్రిక్యులేషన్ వరకు చదువుకొని తెలుగులో ఉపన్యాసము నివ్వగల యువకులు గ్రామమునందు పనిచేయుటకు వెంటనే కావలయును.

"మూల్ "నందు నేతశిక్షణ పొందిన యువకులు నేత ఉపాధ్యాయులుగా కావలయును.

వివరములకు

మేనేజరు గోలకొండపత్రిక

గాంధీమహాత్ముడు

(రెండుభాగములు)

రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను అధోగతిపాలై బానిసలుగ జీవించుచు, అధర్మములపాలై, ఆత్మవిశ్వాసమును గోల్పోయి, స్వయంశక్తి విడనాడి అనాథలైన భారతీయుల నుద్ధరించుటకై,

"ఎప్పుడెప్పుడధర్మము వృద్ధిజెందునో దానిని బోకార్చుటకై జన్మించుచు"నని శ్రీకృష్ణుడు వక్కాణించినటుల

మహాత్మా గాంధీ అవతరించెనని సాదృశ్యముగాపరిశోధించి నిరూపించివ్రాయబడిన అద్వితీయమైన గ్రంథము.

శ్రీ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అమూల్యమైన "తొలిపలుకు" గలదు. వెల ౨-౦ అణాలు.

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

బ్రిటనులో క్రొత్తరకపు విమానాలు

మార్చి ౧౧వ తేదిన బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో విమానదళానికి కావలసిన ఖర్చులను ఇప్పించవలెనని కోరుచు విమానశాఖ మంత్రి సర్ ఆర్చిబాల్డు సింక్లెరు గారు "నాజీజర్మనీని ఓడించుట సులభము గాదు, కాని అది సాధ్యమగును. ఓడించి తీరెదము." అని చెప్పి, క్రొత్తరకపు విమానాలను తయారుచేయుచున్నట్లు చెప్పిరి. మార్చి ౯వ తేదిన బ్రిటిషు కార్మికశాఖ మంత్రి ఉపన్యసించుచు తోటాల తయారుచేయు పనిలోకి ఒక లక్ష స్త్రీలు కావలెనని కోరిరి. మరియు ఇదివరలో కాలం మంచిగా లేనపుడు ఇతరవృత్తులకు పోయినవారలు తిరిగి ఇపుడు ఓడల నిర్మాణములో చేరి తోడ్పడవలెనని కూడ కోరిరి.

బ్రిటనుకు అమెరికా సహాయము

బ్రిటనుకు కావలసిన యుద్ధసహాయం చేసేటందుకై రూజ్వెల్టుగారికి అధికారమిచ్చే శాసనమును అమెరికా శాసనసభయగు ప్రజాప్రతినిధి సభవారు మార్చి ౧౧వ తేదిన సమావేశంలో ఆమోదించబడెను. తర్వాత రూజ్వెల్టుగారు ఆ శాసనంపై సంతకం చేసిరి. ఆవెంటనే బ్రిటనుకును గ్రీసుకును కావలసిన సైనిక సాధిక సామగ్రిలో పంపించదలచిన దానిలో మొదటి భాగమును పంపించుటకు అజ్ఞ నిచ్చిరి. ౫౦డిస్ట్రాయర్లు పంపునట్లు అంతకుముందు నిర్ణయించుకొనబడియుండెను, అప్పుడే ఆసామగ్రి బ్రిటనుకు బయలుదేరిపోవుచున్నదట. ఈ సామగ్రిని చేర్చుటకై ఒక ప్రత్యేక అధికారిగ అవెరిల్ హారిమన్ గారు విమానంలో అందనుకు పోయిరి.

బ్రిటనుకు కావలసిన అప్పిచ్చి బ్రిటనునుండి మంచి నౌకా, విమానాశ్రయాలను పొందుటకై రూజ్వెల్టుకధికారమిచ్చే శాసనం అమెరికా రాజ్యశాసనసభచే ఆమోదించబడినది, దాని అనుసరించి రూజ్వెల్టుగారు ౭౦౦ కోట్ల డాలర్లు కావలెనని అమెరికా శాసనసభవారిని కోరిరి. ఈ కోరికను శాసనసభలో నొకభాగమగు ప్రజాప్రతినిధి సభయొక్క ఉపసంఘమువారు మార్చి ౧౩వ తేదిన సమావేశమైనపుడు యుద్ధశాఖ కార్యదర్శియు, నౌకాశాఖ కార్యదర్శియు బలపరచిరి యుద్ధసంబంధమైన పరికరాలను ఎక్కువగా చేయించు పరిశ్రమలలో పనిచేయుటకై అందరును ముందుకురావలెనని అమెరికా ప్రభుత్వము వారు విన్నవించినారు. ఈ ౭౦౦ కోట్ల డాలర్లను ప్రజలనుండి అప్పుచేసెదరు.

దొంగనాణెములు

లాహోరు, మార్చి ౬

పంజాబుపోలీసులు ౨౫ మంది దొంగనాణెములను తయారుచేయు పెద్ద దొంగల కూటమునకు సంబంధించినవారని అనుమానించి అరెస్టుచేసినారు. వీరలు ౧౯౩౮ నుండి ఈ కుట్రలో చేరియున్నట్లు తెలిసినది. వారలు ౨౦౦౦౦౦ దొంగ రూపాయలను తయారుచేసిరట అదొంగలనాయకుని పేర ఆరూపాయలను "శంకర్ షాహీ" రూపాయలనుచుండిరి. ఈ రూపాయలతో వ్యవహారములను జరుపుకు కొరకు బాంకు ౭౧ ఉండెను. ఈదుకాణాలలో ఒక దానిలో నుండి తీసిన లెక్క పుస్తకములవల్ల ౭౦ మందికి ఈ దుకాణాలలో ఖాతాలుండినట్లును, ౬౫౦౦౦ తులాలకుమించిన వెండి దొంగలకు అమ్మబడినట్లును కనిపించినది. మొత్తముమీద ౬౦ ఇండ్లను పోలీసులు సోదా చేసి ౭౦౦౦ దొంగరూపాయీలను పట్టుకొనిరి.

అమెరికాకు పసిఫిక్ వైపున్ను అట్లాంటిక్ వైపున్ను రక్షణకై కావలసిన నౌకలను తయారుచేయుటకై ౩౮ కోట్ల ౫౦ లక్షల డాలర్ల ఖర్చుకు ప్రజాప్రతినిధి సభవారు ఆమోదించినారు. ఇక సెనేటువారు ఆమోదించవలసియున్నది.

మరియు అమెరికాలో ఇపుడు ౨౦౦ క్రొత్తరకపు మరఫిరంగులను తయారు చేయించుచున్నారు—ఇవి భూమిపై గంటకు ౨౫ మైళ్ళ వేగంతోను, నీటిపై గంటకు ౧౦ మైళ్ళ వేగంతోను పోవును.

స్పెయిను- జర్మనుల మైత్రి

మార్చి ౧౫ వ తేదిన స్పెయిను ప్రధాననగరమగు మాడ్రిడులో ఒక జర్మను ప్రదర్శనంలో ఉపన్యసించుచు స్పెయిను విదేశాంగమంత్రియగు సూనర్ గారు స్పెయిను జర్మనీలు మిత్రదేశములని చెప్పిరి.

ఫ్రాన్సు సామ్రాజ్యం

వేగాండుగారు మార్చి ౧౧వ తేదిన ఆఫ్రికాలో అల్జియర్సుకు చేరినపుడు ఫ్రెంచి సామ్రాజ్యం విచ్ఛేదం కాకుండా ఫ్రెంచి ప్రభుత్వము అన్నివిధాల పోరాడుననియు, ఉత్తర ఆఫ్రికాకును, ఫ్రాన్సుకును గల ఐకమత్యమును బలపరచుటకై కొందరు ప్రసిద్ధ ముసల్మానులను ఫ్రెంచి నేషనల్ కౌన్సిలులో నియమించెదమనియు చెప్పిరి.

మొరాకోలో కొన్ని ఆశ్రయాలను ఫ్రెంచివారు జర్మనీకిచ్చివేసిరను వదంతిని విషీరేడియోలో మార్చి ౧౫వ తేదిన అసత్యమని ఖండించినారు.

కీ॥ శే॥ భాగ్యరెడ్డి స్మారకసభ

సికింద్రాబాదులో "గుండాలను" గూర్చి బి-యస్- వెంకట్రావుగారి హెచ్చరిక

(ఒ-వి)

సికింద్రాబాదు మార్చి ౧౬

దివి 8 మార్చి ౧౯౪౧ సం॥ నాడు ఆదిహిందూభవనము (హైదరాబాదు) లో కీ. యం. వి. భాగ్యరెడ్డివర్మగారి ద్వితీయస్మారకసభ శ్రీ కుసుమధర్మన్నగారి అధ్యక్షతను జరిగెను.

అధ్యక్షులవారు భాగ్యరెడ్డిగారి గుణగణంబుల నువర్ణించి అనుతాపపద్యములు తాను రచించినవి పాడిరి.

ఆటుతరువాత అనేకులు కీ—శే. భాగ్యరెడ్డిగారి జీవితంపైను ప్రసంగించిరి. వారిలో ముఖ్యులు శ్రీ కంటె ప్రేమకుమారుగారు వర్మగారికిన్ని. మరియు తమకున్న గల పరిచయమును తెలుపుచు వీరు నడివినదేసున, తానుయీనాటి సభకు రాగా నేమిరుకూడా వచ్చినా యని నన్నొక అన్యుని గాభావించి ప్రశ్నించివారనియు, అక్లైఅధ్యక్షులవారు కూడా పార్థనీయులు ఆనగ (పిట్టలవాండ్లకు) ఆర్యసమాజంలో కికలిపుటకు పనిచేయుచున్నారా అన్నారనియు వీరిలో పనిచేయుటకు వర్మగారే తనను పురికొల్పిరనియు చెప్పిరి. వనసంఘం వారు సంఘక్షేమమునకై హిందువులకేకాని ఆర్యులకేకాని తదితరమతస్థులకేకాని దూషించదనుమాని తమ అభివృద్ధికై పాటుపడవలయుననిరి,

శ్రీ సుతారపు బాలయ్యగారు వర్మగారి జీవితముపై ఉపన్యసించుచు కీ—భాగ్యరెడ్డిగారు చేసినదంతయు వారిస్వజాతీయులకే చేసిరికాని అరుంధతీయులలో లవవారేమీ చేయలేదనియు అయితే వారు జీవించియుండిన యిప్పుడే పైన చేసియుందురేమోయనియు చెప్పిరి.

శ్రీ క్షేందాసుగారు "హైదరాబాదు స్టేటు డిప్రెస్డు క్లాసెస్ అసోషియేషన్ యొక్క వర్కింగుకమిటీలో దివి ౬ మార్చినాడు తీర్మానించిన స్మారకతీర్మానమును సభయందు చదివి వినిపించిరి.

శ్రీ యుత్ బి. యస్. వెంకట్రావుగారు, కీ. భాగ్యరెడ్డిగారి జీవితముపై కొంతముచ్చటించిన అనంతరము యిట్లునుడివిరి. "బహద్దర్ యార్ జంగుగారివద్ద నేను కొంతపైసతీసుకున్నానని కొందరు చెప్పుచున్నారు. బహద్దర్ యార్ జంగుగారుగాని ఇతర ముసల్మానులు యెవరేకాని లేక హిందువులేకాని నాకు డబ్బుయిచ్చినట్లు వారు తెలియచేయుట చెప్పవలెననిరి. ప్రస్తుతము ఒక గుండాల గ్యాంగు సికింద్రాబాదులో బయలుదేరినదనియు, వారు హిందువులతో కలిసి సికింద్రాబాదులోను హైద్రాబదులోను, నీట్లు సంపాదింపవలయునని ప్రయాసపడుచున్నారని యీ వారికి యేమాత్రం సీట్లు దొరకకుండా మనమందరము అడ్డపడగలయుననియు నొక్కి—చెప్పిరి. ఈలోగా రెండు పర్యాయములు వారికి చిన్న చిట్టీలు సభ్యులు కొందరు అంగజేసిరి. వాటిని మామకొనితలగాపి రి పైచెప్పిన గ్యాంగును మంచిమ్మచ్చిపెట్టి మాడ గలయును యెందుకనగా వారు "గుండాలు గుండాలు, గుండాలు" అని నేను మూడు పర్యాయములు నొక్కి—చెప్పుచున్నాననిరి తానుజనాభా లెక్క—లకుపంపిన వారివిషయములో కొంతచెప్పి ముగించిరి.

అధ్యక్షులవారి అంత్యోపన్యాసానంతరము సభముగిసినది.

సంవత్సరము చందా
౬ రూపాయలు
ఆరుమాసాలకు
౩ రూపాయలు
(బ్రిటిషింపి రూ||కో
సాలిచందా
౭-౮ ఒకటి.
పాఠకులకు
నెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 15 | Hyderabad-Dn | Thursday 20 th March 1941 | Number 87

హిందూ మహమ్మదీయ సఖ్యమార్గము

ఒకరి సంస్కృతి నొకరు తెలుసుకొనుట ముఖ్యము

లాహోరు, మార్చి ౯

ఖానుఅబ్దుల్ గఫారుఖానుగారు పెషావరునుంచి నేటిప్రొద్దున లాహోరువచ్చిరి. పౌరులురైల్వే స్టేషనువద్ద వీరికిఘనమైన స్వాగతమిచ్చిరి. మధ్యాహ్నం బ్రాడ్లాహాలులో గఫారుఖానుగారి అధ్యక్షతక్రింద మతసాంఘిక దురభిమాన నిరసన సభజరిగినది హాలంతయు పూర్తిగా ప్రజలతో నిండిపోయినది. ఆసభలో ఖానుగారిట్లు చెప్పిరి:—

హిందువులు ముస్లిములమతవిజ్ఞానమును ముస్లిములు హిందువులమతవిజ్ఞానమును బాగుగా తెలుసుకొంటేనేగాని హిందూముస్లిం సంఘాలకు సామరస్యంకలగదు. ఈ రెండు మతాలవారికి విభేదాలుకావాటికి హెచ్చుచున్నాయే గాని తగ్గుటలేదు. ౧౯౧౯ లోకంటే ౧౯౪౦ లో విభేదాలు చాలాఅధికమైనవి. తీర్మానాలవల్లను ఉపన్యాసాలవల్లను యీసమస్య పరిష్కారముకాదు సరిహద్దురాష్ట్రములో రెడ్ షర్టుదళము అన్నిమతాలవారికి సేవచేయుటకే యేర్పడ్డది. అదియేదో యొకమతానికి చేరినదికాదు. సరిహద్దురాష్ట్రీయప్రభుత్వమువారు పూర్వముప్రజలపై కఠినశాసనాల అత్యధికంగా ప్రయోగించిరి. అప్పుడు ప్రజలు ముస్లింలీగువారి సహాయంకోరిరి. వారేమీ సహాయముచేయలేదు రెడ్ షర్టుదళంవారు కాంగ్రెసులోచేరితే తాము సహాయముచేస్తామని కాంగ్రెసు వారనిరి. భారతదేశమును దాస్యమునుండి తొలగించుటకు నేను సరిహద్దురాష్ట్రంలో ఒక దళమును తయారుచేస్తున్నారు.

కొండజాతులవారు మారాష్ట్రంలో దౌర్జన్యములుచేయుటకు ముఖ్యకారణం రాజకీయమైనదే. ఈజాతులవారి నాయకులతో మాట్లాడుటకు అనుమతినియ్యవలెనని కాంగ్రెసువారు ఇండియాప్రభుత్వమువారినికోరగా వారనుమతినియ్యలేదు. కాంగ్రెసువారు ముఖ్యంగా గ్రామాలలో విస్తృతంగా ప్రచారము జరుపవలెను''

సన్మాన సంఘాధ్యక్షుడు దివాను చమన్ లాలుగారు అధ్యక్షునకు స్వాగత మిచ్చుచు యిట్లు చెప్పిరి:—

"దేశమును విడదీయకూడదు, దేశంలో హిందూజాతి ముస్లింజాతిఅనే రెండుజాతులున్నాయనుటఅసత్యము ఇప్పుడుఈదేశంలోవున్న ముస్లింలలోఒక్కొక్కరి హెచ్చుమంది వెనుకటహిందువులే వారిపూర్వులు ముస్లింమతంలోచేరినారు. జిన్నాగారుబరోడాజాతికను చేరినవారు వీరిపూర్వులుమొదటిహిందువులే, వీరిలోచాలామందికి యిప్పుడుకూడా హిందూపేర్లేవున్నాయి, ముస్లింలీగు నాయకులుమాత్రమే తమ ప్రతిష్ఠను నిలుపుకొనుటకు పాకిస్థానమును తెచ్చిపెట్టిరి. సామాన్యప్రజలకు పాకిస్థానంతేటేమిటోకూడా తెలియదు.

తీర్మానాలు

ఈదిగువతీర్మానాలామోదించబడెను (౧) పాకిస్థానుఆందోళనం జాతీయతను ఐకమత్యానికి భంగకరం. దీనివల్లదేశానికి చాలానష్టంకలుగుతుంది. స్వరాజ్యంరావడానికి యిదిగొప్ప నిరోధకంగా వుంది. దేశహితముకోరేవారందరు దీనివల్లకలిగే నష్టాలనన్నిటిని సామాన్యప్రజలకందరికి బాగా తెలియజేయవలెను మతసాంఘికదురభిమానంతో ప్రచారంచేస్తూవున్న వారందరు దేశానికిద్రోహులే ప్రజలిటువంటివిమరోచ్ఛేదనలను వినగూడదు. [౨) అల్పసంఖ్యాకసంఘాల మతమునకున్నూ విజ్ఞానమునకును రక్షణలుముఖ్యముగా నుండవలెను. శాసనసభలలోవేరు వేరు మతములకు సంఘాలకు ప్రత్యేకప్రాతినిధ్యం వుండగూడదు. అర్హతలనుబట్టి ప్రభుత్వోద్యోగాల నీయవలెనుగాని మతాలను సంఘాలనుబట్టి యియ్యగూడదు. ప్రత్యేకనియోజకవర్గాలుండగూడదు. సాంఘికసమస్య ఇండియామంత్రి అమెరిగారు అనవసరమైనప్రాముఖ్యమువిచ్చుటముక్కలి అనుచితము. [౩) సరిహద్దురాష్ట్రంలోపఠానులు దేశాభిమానంతో అత్యధికమైనత్యాగంచేస్తున్నారు, చాలాకష్టాలను అనుభవిస్తున్నారు, అందుకుయీసభవారు వారినభినందిస్తూన్నారు.

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

సన్మానసభ

హైదరాబాదు (దక్కన్), మార్చి౧౮

నేడు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమున సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులును, గాంధర్వభూషణ బిరుదాంకితులును, విజయనగరమహారాజావారి సంగీతకళాలాధ్యక్షులునగు ద్వారము వెంకటస్వామినాయుడుగారి గౌరవార్థము సమావేశము జరిగినది. సమావేశమునకు నిలయోపాధ్యక్షులగు శ్రీయుత అక్కినేపల్లి జానకిరామరావుగారధ్యక్షతవహించిరి. పురప్రముఖులలో శ్రీరాజా బహద్దూర్ వెంకటరామారెడ్డిఓ.బి.ఇ., నిలయాధ్యక్షులు} మేజర్ నాయుడు, డాక్టర్ కామేశ్వరరావు, ప్రొఫెసర్ వీరభద్రుడు మున్నగువారువిచ్చేసిరి. సభ్యులతో నిలయము క్రిక్కిరిసిపోయెను.

అతిథులగు వెంకటస్వామినాయుడుగారిని పుష్పమాలాలంకృతులను గావించినపిమ్మట శ్రీయుత ఇ.సీతారామరావుగారు నిలయము చేయుచున్న సేవను నాయుడుగారి కెరుకపరచిరి. తరువాత శ్రీయుత ఖండవల్లి లక్ష్మీరంజనముగారు నిలయపక్షమున శ్రీనాయుడుగారికి వినతిపత్రమును సమర్పించిరి.

తదుపరి నాయుడుగారు సభ్యుల కోరికమీద ఫిడేలుపై తమసంగీతకళానైపుణ్యమును ప్రదర్శించి సభ్యులను తన్మయులనుగావించిరి. దేశభాషలందు తెలుగులెస్స''అన మకుటమును తీసికొని శ్రీనాయుడుగారు పలికించుచున్నప్పుడు శ్రోతలు ఆనందమున తేలియాడిరి.

శ్రీ నాయుడుగారిని ప్రశంసించుచు శ్రీమాన్ సి.హెచ్ రంగాచార్యులుగారు పద్యము అనుజదివినపిమ్మట భాషానిలయాధ్యక్షులగు శ్రీరాజాబహద్దూర్ వెంకటరామారెడ్డిగారు నిలయపక్షమున నాయుడుగారికిని, ఉపగాయకులకును దుశాలువలను బహూకరించిరి. కార్యదర్శిగారి కృతజ్ఞతా వాక్యములతో సమావేశము ముగిసెను.

బి. వెం. కే.

ప్లేగు తగిలినచోట్లు

హైదరాబాదు (దక్కన్), మార్చి ౧౮

హైదరాబాదు నగరమందును, పరిసరములందును ఈక్రిందిస్థలాలలో ప్లేగువున్నట్లు ప్రభుత్వ ప్రకటనశాఖవారు తెల్పినారు:—

నంసాబాదు, కొలిరవాన్, సిద్దంబి, ఉప్పర్ పల్లి, జేరూన్తాయాకత్పుర, కూచాసలే ఉల్లా బేగ్, మిర్ ఆలంమండి.

హైదరాబాదు పురపాలకసంఘము

పత్రికలవిమర్శనగూర్చి ఒకఆక్షేపణపైచర్చ

మార్చి ౧౦ వ తేదిసాయంకాలము శ్రీధర నాయకుగారిఅధ్యక్షతలో హైదరాబాదుపురపాలకసంఘముసమావేశమయ్యెను. సుల్తాన్ బజారు టప్పాఖాన నిర్మాణవిషయంలో నగరాభివృద్ధిశాఖ (అరాయిషిబల్దా) యొక్కసూపరింటెండింగ్ యింజనీరుగారి అభిప్రాయమును కనుగొనుటకై తీర్మానముచేయబడినది.

పురపాలకసంఘముయొక్క ఉపనియమాలను తయారుచేయుటకు వికాజీగారిని నియమించుటమంచిదని రాజాబహదర్ వెంకటరామారెడ్డి, కృష్ణస్వామిముదిరాజ, దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారు సూచించిరి. దీనిపైకొంతచర్చజరిగినతర్వాత వికాజీగారినే నియోగించుటకు తీర్మానముచేయబడెను.

మహమ్మద్ అబ్దుల్ రహీమాన్ గారు పురపాలకసంఘపు ఉపనియమాలలో ౭ వదఫానుచూపించి, ఒక ఉర్దూపత్రిక పురపాలకసంఘమునుగూర్చి చేసినవిమర్శనుప్రస్తావించిరి. ఆదితగుసాయనువిషయము నగూర్చి చర్చలుజరిగినవి. కృష్ణస్వామిముదిరాజ్ గారు అట్టివిమర్శనలకై చింతపడరాదనిరి. నవాబు మెహిదినవాజ్ జంగుబహదర్ గారును దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారును తమఅభిప్రాయాలను చెప్పినతర్వాత అబ్దుల్ రహిమాన్ గారు తాను ప్రతిపాదించిన త్రితీర్మానమునువదలుకొనిరి.

సికింద్రాబాదు బాలభటసంఘము

సికింద్రాబాదు (దక్కన్), మార్చి ౧౯

సికింద్రాబాదు బాలభటసంఘముయొక్క వార్షికప్రతిజ్ఞాస్మరణోత్సవము మార్చి ౧౮వ తేదిన ఫ్లాట్ ప్రధానకార్యాలయమువద్దజరిగెను. ఆసమయంలో బాలభటులుజకవాతును ఈరాష్ట్రబాలభట పధానియగు కా. రెసిడెంటు, సి. హెచ్. గిడ్నీగారు వచ్చిచూచిరి. మన్నాదు, జాల్నా, పూర్ణా,నిజామాబాదు, డోర్నకల్, కాజీపేట మున్నగుచోట్లనుండి బాలభటులువచ్చి పాల్గొనిరి.

ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్సు

హైదరాబాదు(దక్కన్), మార్చి ౧౯

ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్సుయొక్క ౧౯ వ మహాసభను హైదరాబాదునగరంలో రాబోవు డిసెంబరులో జరుపుటకు వా.ఘ.వ. నిజాం ప్రభుత్వమువారు అనుమతినిచ్చినారు.

పండితనరేంద్రజీగారికి మహాత్ముని దర్శనము

హైదరాబాదు మార్చి ౧౮

పండితనరేంద్రజీగారు ఇక్కడినుండివర్ధాకుపోయి గాంధిమహాత్ముని చూచి ఆచార్యఅభయదేవ్ జీగారితో మాట్లాడి తిరిగిఇక్కడికి చేరుకున్నారు.

శ్రీరామ వసంతనవరాత్రోత్సవం

స్వస్తి శ్రీవృషనామసంవత్సర చైత్ర శు||౧ల నుండి చైత్ర శు|| ౧౦ల వరకు సికింద్రాబాదు వెంకటుబజారులోని శ్రీసరస్వతీ భజనసమాజమువారిచే "శ్రీరామనవంతనవ రాత్రోత్సవము'' జరుపబడును. గానప్రవర్తల్లకు ఉత్సవమునదర్శించి తీర్థప్రసాదములగైకొనుడని ప్రార్థన, శ్రీసీతారామకళ్యాణమహోత్సవము తే ౬-౪-౪౧ ది మధ్యాహ్నము ౧౦. ౧౨-౧౨ గంటలకు జరుపబడును.

సీ. బాలసుందరము,
కార్యదర్శి, శ్రీసరస్వతీ భజనసంఘము.

మీఅధికారమును ప్రజలతో పంచుకొనుడు

సంస్థానాధీశులకు వైస్రాయిహెచ్చరిక

క్రొత్తఢిల్లీ, మార్చి ౧౭

నేడునరేంద్రమండలివారి సమావేశంలో వైస్రాయిగారు యీవిధంగా ప్రారంభోపన్యాసముచేసిరి:

ఈయుద్ధంలో అనేకవిధాలుగా సాయంచేస్తున్నందుకు మిమ్ములను నేను అభినందిస్తున్నాను. మీధాన్యాలద్వారా మీకు నేనుసను స్తవిషయమును తెలియచేస్తున్నాను. మీసలహాదారులద్వారా మీరు తూర్పుదేశాలసభను జయప్రదంగా నిర్వహించినారు, సరఫరాకౌన్సిలులో బ్రిటిష్ ఇండియాతోపాటు సంస్థానాలకకూడా సమానప్రతినిధులసంఖ్యయేర్పాటుచేయగలము.

ఇవి మహారాజకీయపరివర్తనములు జరుగుచున్నదినములు, ఈసమయమున మీకర్తవ్యలు తీసుకొనవలెనో నేనునొక్కచెప్పవలసిన అవసరంలేదు. నాపూర్వఉపన్యాసములలోకూడా నేనిందునుగురించి కొన్నిసూచనలుచేసి యుంటిని. ఆసూచనలను మీలోఅనేకులుఅంగీకరించి అవ్యతమైనమార్పులనుకరిగించినారు. నేనుతిరిగిఆసూచనలను ఇక్కడవివరుపెట్టగోరను.

ఐకమత్యము సహకారము

కాని ఒక్కమాటను గట్టిగాచెప్పదలచున్నాను ఐకమత్యము సహకారమును ఇవిరెండేనిజమైన బలమునకుపునాదులు. మీరుచేసే సహకారమురేదో స్వార్థవాంఛతో చేస్తున్నారని ఇతరులు విమర్శించుటకు వీలులేనట్లు మనఃపూర్వకమైయుండవలెననియు అందువ్యతిరేకంగా మీరు కాని మీసలహాదారులుకాని వర్తించరాదనియు నేను హెచ్చరిస్తున్నాను. అట్టిసహకారమంటే మీరు కొంతఅధికారమును త్యాగముచేయవలెననియర్థము, మీఅధికారమునందు మీకెంతప్రేమవున్నను మీరుదానిని మీప్రజలతో పంచుకొనుటకంగీకరింతురని నేనుతలచుచున్నాను. మీరిప్పుడిట్టి త్యాగముచేసినచో మీకుముందుముందు అందుకు తగినసత్ఫలములభించితీరునని నేనునమ్మకంగాచెప్పగలను.

క్రొత్తఢిల్లీ, మార్చి ౧౭

సంస్థానాధీశుల, మంత్రులసాధారణసభ ఈరోజుజరిగినది. ప్రస్తుతదేశీయ అంతర్జాతీయపరిస్థితులమూలంగా సంస్థానాలలో కలుగగలమార్పులనుగురించి శాస్త్రులుగారు ఉపన్యసించిరి. సంస్థానాధీశులతో సంప్రతించనిదే,రాజ్యాంగమునకు సంబంధించినమార్పులేమీ చేయకూడదని వీరుప్రభుత్వంవారికి నచ్చచెపుదురట.

సికింద్రాబాదులో హోలీఅల్లరి

౧౭ మందిఅరెస్టు

సికింద్రాబాదు దక్కన్ మార్చి౧౯

హోలీపండుగగురువారంనాడు పగలు రాణిగంజివద్ద పోవుచున్నవారిపైకొందరు రంగునీళ్లు చల్లుచుండగా,అల్లరిచేసినందుకని పోలీసునాయకులురుగురినిఅరెస్టుచేసిరి తర్వాతసాయంకాలముఅల్లరులు చెలరేగినవి. అప్పుడుపోలీసులురాగా వారలపై రాళ్లుపడినవి. పోలీసులుఅంతట ౧౭మందిని అరెస్టుచేసుకొనిపోయిరి. రాళ్లదెబ్బలచే ఒకపోలీసుజవానుకు గాయమయ్యెను.

నిన్నుదయము మొన్న అరెస్టు చేయబడినవారలను జమానతుపైవదలవచ్చునినితలచి కొంతజనులగుంపు మహంకాళమ్మగుడివద్ద పోలీసుస్టేషను దగ్గరచేరెను. పోలీసులగుంపువెనుకకు తరిమివేసిరి ఈభయంతో జనరల్ బజారులో దుకాణాలుమూసిరి. పోలీసులువీధులలో కాపలచేయసాగిరి. ౧౮వ తేది సాయంకాలము భగవాన్ సింగుఅనుపోలీసుజవానును కొట్టినందుకైఅరెస్టుచేయబడినగంపతిఅనువానికికొండవ మేజస్ట్రేటు ౧౦౦ జరిమానావిధించెను.

మెదకులో ప్రాణాంతకమైన కలహము

మెదకులో ఖర్వర్ది కెంపతేదన వ్యాయామ విద్యోపాధ్యాయునిగు అబ్దుల్ రహీంకున్ను (ఈమునరోహిలా) మాణిక్యరావుకున్ను కలహమువచ్చి ఇద్దరికిని గొప్పగాయములయ్యెను, అబ్దుల్ రహీమును మెదక్ ఆస్పత్రికితీసికొనిపోయి చికిత్సచేసి, అక్కడినుండి హైదరాబాదునగరంలో సదర్ దవాఖానాకుతీసికొనిపోయిరి, అక్కడె అతడు మరణించెను. మాణిక్యరావుప్రస్తుతము నాలాఅనుమానాస్పదలో వున్నాడు. పోలీసువారాలుమంగళవారము ఈవిషయమై పరిశోధనచేయుచున్నారు.

హోలీ-ఓంపతాకాల ఊరేగింపు

హైదరాబాదు (దక్కన్), మార్చి ౧౮

నిన్న హోలీసందర్భమున ఇక్కడ ఆర్యసమాజులుచేసిన ఓంపతాకాలఊరేగింపు శాంతంగాజరిగినది. అన్నిసమాజాలనుండి పతాకాలఊరేగింపులతో కిషన్ గంజకుచేరినతర్వాత, అక్కడినుండిఅన్నియు ౧౧|| గంటకు పెద్దఊరేగింపుగాబయలుదేరెను. అగ్రమున ఆర్యప్రతినిధిసభకుచెందిన బన్సిలాల్ వకీలుగారు అశ్వారూఢులై ఓంపతాకము ధరించినడచిపోవుచుండ. వారివెంటవరుసగా తక్కినపతాకాలుపోవుచుండెను. ఇట్లుఅవి కిషన్ గంజునుండిబయలుదేరి అఫ్జల్ గంజుకు, సాయంకాలము ౬. గంటలకుచేరుకొనెను. భజనలు, వేదమంత్రపఠనముజరిగెను. మధ్యమధ్య ఓంపతాకాలకుపూలమాలలచే సత్కారముజరుగుచుండెను. ఈవిధమ ఊరేగింపులో హిందూప్రజామండలిసభ్యులు, వై. డి. జోషి, డి. జి. కేస్కర్ మున్నగువారలుపాల్గొనిరి. పోలీసు ఏర్పాట్లుచక్కగాచేయబడియుండెను.

నెహ్రూగారికి జైలులో నిషేధము

కలకత్తా మార్చి ౧౮

జైయిలులో పండితనెహ్రూగారు నేషనల్ ప్లానింగ కమిటీకార్యముసాగించుటకు అంగీకరించరాని నేషనల్ ప్లానింగుకమిటీకారందర్శి డాక్టర్ కే-టి-షా గారు కమిటీసభ్యులకు వ్రాసినారు,

నెహ్రూగారితో డాక్టర్ షాగారుమాట్లాడుటకు ప్రభుత్వమువారు అంగీకరించలేదనియు,నెహ్రూగారు జైయిలులోవుండగాప్లానింగుకమిటీకార్యములలోనానుటకు ప్రభుత్వంఅంగీకరించదు. గనుకఈవిషయంలో వారితోమాట్లాడుటకు అవకాశముకలుగలేదనియు షాగారుఅన్నారు

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy b. A B.L